




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :136 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 21 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :136 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 21 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


## చంద్రబాబు పారిశ్రామికవేత్త అని చాలామందికి తెలియదు

- దావోస్ పర్యటనకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- జ్యూరిచ్ లో ఎన్ఆర్ఐలతో సమావేశం
- చంద్రబాబు నాలుగు కంపెనీలు స్థాపిస్తే మూడు ఫెయిలయ్యాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:దావోస్ పర్యటనకు వెళ్లిన ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు జ్యూరిచ్ లో ఎన్ఆర్ఐలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశ్రామికవేత్తలు ఏపీకి ఎందుకు రావాలని అడిగితే, మా బ్రాండ్ సీబీఎన్ అని ఒకటే మాట చెబుతానని అన్నారు. "సీబీఎన్ పేరు చెప్పగానే ప్రపంచంలో ఏ కంపెనీ గేట్లు అయినా తెరుచుకుంటాయి... అదీ సీబీఎన్ సత్తా. చంద్రబాబునాయుడు ఒక పారిశ్రామికవేత్త అనే విషయం చాలామందికి తెలియదు. నాలుగు కంపెనీలను స్థాపించి మూడు ఫెయిలయ్యాక, హెరిటేజ్ విషయంలో సక్సెస్ అయ్యారు"అని లోకేశ్ వివరించారు.

**అందుకు చంద్రబాబే ఉదాహరణ!**

బాబుగారిని అరెస్టు చేసి జైలులో పెట్టినపుడు కూడా ఆయన ఎక్కడా అధైర్య పడలేదు. జీవితంలో ఆటుపోట్లు ఉంటాయి, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడితే అంతిమంగా విజయం లభిస్తుందనడానికి చంద్రబాబు గారే ఉదాహరణ. గత ఎన్నికల్లో కలసికట్టుగా పోరాడి 94శాతం సీట్లు సాధించాం. గత అయిదేళ్లలో అమరావతి ఉద్యమం కొనసాగించాం. ఉక్రెయిన్ లో తెలుగు వారిని సురక్షితంగా తీసుకువచ్చాం. పార్టీ ఆఫీసులో ఎంపవర్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇచ్చాం. నేను మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి అయ్యాక ఓంక్యాప్ ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. ఓవర్ సీస్ లో బ్లూకాలర్ జాబ్స్ కోసం ఒకప్పుడు చంద్రబాబుగారే ఓంక్యాప్ ను ప్రారంభించారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబు గారితో పనిచేయడం అంత తేలికైన పనికాదు. ఎన్నికల సమయంలో ప్రవాసాంధ్రులు సెలవుపెట్టి భారత్ కు వచ్చి కూటమి విజయానికి కృషిచేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర పునర్నిర్మాణానికి పనిచేయాల్సి ఉంది. కలసికట్టుగా పనిచేసి అయిదేళ్లలో ప్రపంచానికి ఏపి అంటే ఏమిటో చేసి చూపిద్దాం. చట్టాలను ఉల్లంఘించిన వారిపై చర్యలకు వెనకాడం. రెడ్ బుక్ పని మొదలైంది, పూర్తిచేసే బాధ్యత నాది.... అని లోకేశ్ స్పష్టం చేశారు.

---

### స్విట్జర్లాండ్ లో భారత రాయబారితో
## సీఎం చంద్రబాబు భేటీ

- దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు
- తరలి వెళ్లిన చంద్రబాబు టీమ్
- జ్యూరిచ్ ఎయిర్ పోర్టు నుంచి హిల్టన్ హెూటల్ కు వెళ్లిన ఏపీ బృందం



పెన్ పవర్ డెస్క్:స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఉన్నతాధికారులు తరలి వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా, జ్యూరిచ్ చేరుకున్న చంద్రబాబు ఎయిర్ పోర్టు నుంచి హిల్టన్ హెూటల్ కు వెళ్లారు. స్విట్జర్లాండ్ లో భారత రాయబారి మృదుల్ కుమార్ తో భేటీ అయ్యారు. ఆయనతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం, పలువురు పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పారిశ్రామిక అనుకూల వాతావరణం ఉందని వారికి తెలియజేశారు.

---

### గవర్నర్ ప్రతిభా పురస్కారాల జాబితాను ప్రకటించిన గవర్నర్ కార్యాలయం

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇవ్వాలని గవర్నర్ నిర్ణయం
- ఈ నెల 26న పురస్కారాలు అందించనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- పురస్కార గ్రహీతల్లో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సహా పలువురు



పెన్ పవర్ డెస్క్:గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం నాలుగు రంగాలకు చెందిన వారికి పురస్కారాలు అందించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం అవార్డుకు ఎంపికైన ఎనిమిది మందితో

వివరాలు 2లో..

---

### ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ కుమార్ కు జీవితఖైదు

- దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ హత్యాచార ఘటన
- ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన సంజయ్ రాయ్
- రాయ్ ని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం
- శిక్ష ఖరారు

వివరాలు 2లో..



---

### నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ డిమాండ్లు...

#### టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు

- ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దన్న పార్టీ అధిష్ఠానం
- బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆదేశం
- వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించవద్దని సూచన



పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీరియస్ అయిన టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అత్యుత్సాహం వద్దని, ఈ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ

వివరాలు 2లో..

---

### మీరు పార్టీ లైన్ దాటుతున్నారని కొలికపూడికి స్పష్టంగా చెప్పాం

- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారశైలి వివాదాస్పదం
- టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన కొలికపూడి
- సీఎం సీరియస్ గా ఉన్న విషయాన్ని కొలికపూడికి చెప్పామన్న వర్ల రామయ్య



పెన్ పవర్ డెస్క్:తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఇవాళ పార్టీ క్రమశిక్షణ సంఘం ముందు హాజరై తనపై వచ్చిన వివాదం పట్ల వివరణ ఇచ్చారు. విచారణ ముగిసిన అనంతరం, టీడీపీ క్రమశిక్షణ సంఘం సభ్యుడు వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు. మీరు పార్టీ గీత దాటుతున్నారు... మీ వ్యవహార శైలి సరిగా లేదు అని క్రమశిక్షణ కమిటీ నేడు కొలికపూడికి స్పష్టంగా

వివరాలు 2లో..

---

### జగన్ మీకు దత్తపుత్రుడు... 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్

- వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అన్న అమిత్ షా
- రాష్ట్రంలో విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అన్న షర్మిల
- దమ్ముంటే వైసీపీ పాలనపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని సవాల్




పెన్ పవర్ డెస్క్: కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమిత్ షా వ్యాఖ్యలు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు.

వివరాలు 2లో..

---

### ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ...

#### జ్యూరిచ్ లో మంత్రి లోకేశ్ ను కలిసిన స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు



- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన లోకేశ్
- జ్యూరిచ్ లో స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ తో కీలక సమావేశం
- అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఎదుగుతోందన్న లోకేశ్
- ప్రాజెక్టులకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తామని హామీ

వివరాలు 2లో..

---

### అదే వైసీపీ కుటుంబ సభ్యులు చంద్రబాబుపై నీళ్ల బాటిల్ వేశారు

- టీడీపీ కార్యకర్త మృతి చెందితే గోపాలపురం వెళ్లానన్న కొలికపూడి
- సిమెంట్ రోడ్డుపై వైసీపీకి చెందిన కుటుంబ సభ్యులు ముళ్ల కంచె వేశారని వెల్లడి
- ముళ్ల కంచెను తొలగించిన తనను టార్గెట్ చేశారని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:గోపాలపురం మహిళ ఆత్మహత్యాయత్నం విషయం లో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ పై టీడీపీ హైకమాండ్ ఆగ్రహంతో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈరోజు ఆయన టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...

వివరాలు 2లో..

---

### జగన్ బెయిల్ రద్దుపై రఘురామ పిటిషన్ పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని మార్చిన సుప్రీంకోర్టు రిజిస్ట్రీ
- జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనానికి కేసుల బదిలీ
- సీబీఐ, నిందితులు కుమ్మక్కయ్యారన్న రఘురామ తరపు న్యాయవాది



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ బెయిల్ రద్దు, మరో ధర్మాసనానికి కేసుల బదిలీకి సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్ కు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మార్చింది.

వివరాలు 2లో..

---

### మంత్రి లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి... హెూంమంత్రి అనిత ఏమన్నారంటే...!



- ఏపీలో మంత్రి నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్
- అంతా దైవేచ్ఛ అన్న హెూంమంత్రి అనిత
- తనకైనా, లోకేశ్‌కైనా దేవుడు ఆశీర్వదిస్తేనే పదవులు వస్తాయని వ్యాఖ్య

వివరాలు 2లో..

---

## ఎయిర్ పోర్టు వద్దనడంలేదు... కానీ!

### రైతులకు హీరో విజయ్ మద్దతు



పెన్ పవర్ డెస్క్:పరందూరు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న రైతులకు తమిళ హీరో, తమిళగ వెట్రి కళగమ్ (టీవీకే) పార్టీ అధినేత విజయ్ మద్దతు పలికారు. ఇవాళ నిరసనలు తెలుపుతున్న రైతుల శిబిరాన్ని సందర్శించిన విజయ్... వారిని ఉద్దేశించి ప్రసంగించారు. దేశానికి రైతులే వెన్నెముక అని అన్నారు. ఈ పోరాటంలో తమ పార్టీ చివరి వరకు రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తన క్షేత్రస్థాయి రాజకీయాలకు ఈ రైతుల ధర్నా నుంచే నాంది పలుకుతున్నానని విజయ్ పేర్కొన్నారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సోషల్ మీడియాతో యుద్ధం

సోషల్‌మీడియా చెడ్డదేం కాదు.. అలాగని మంచిది కూడా కాదు. వివాదాలు ముదిరి విద్వేషం పెరిగి ఆలోచనలను తొక్కేసి లక్ష్యాలను వెనక్కి నెట్టేసి అన్నట్లుగా సోషల్‌మీడియా తీరు ఇప్పుడు కనిపిస్తుంది. చాలా మంది ఎప్పుడూ ఎవరో ఒకరి మీద విద్వేషంతో ఊగిపోతున్నారు. ముఖ్యంగా సినిమా హీరోల అభిమానుల విషయంలో మరీ ఎక్కువైంది. తమ హీరో సినిమా రిలీజైతే ఒకలా వేరొక హీరో సినిమా రిలీజైతే మరొకలా రెచ్చిపోతున్నారు. ఓ దరిద్రపు ట్రెండ్ స్టార్ట్ చేశారు. ఎలాగైనా వేరే హీరోల సినిమాలు ఫ్లాఫ్ చేయాలని కంకణం కట్టుకుని తిరుగుతున్నారు. ట్రోలింగ్ చేయడానికి, ఎదుటి వారిని కించపరచడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. గుంటూరు కారం నుంచి ఇప్పుడు గేమ్‌ఛేంజర్ వరకు అదే జరిగింది. సినిమాని తొక్కేయాలని కొందరు యాంటీ ఫ్యాన్స్ రచ్చ చేశారు. నెగిటివ్ రివ్యూలు ప్రచారం చేశారు. వీడియో లింక్‌లు ఇచ్చేశారు. నార్త్, ఓవర్సీస్‌లో థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ ట్రోలింగ్ చేశారు. గేమ్ ఛేంజర్ ఫస్ట్ డే కలెక్షన్ల పోస్టర్ మీద జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. దీంతో మళ్లీ గేమ్ ఛేంజర్ కలెక్షన్ పోస్టర్లను మూవీ యూనిట్ రిలీజ్ చేయలేదు. ఎవరు చేస్తున్నారో, ఎలా చేస్తున్నారో కానీ గేమ్‌ఛేంజర్ మొదటి నుంచి టార్గెట్‌గానే కనిపించింది. ట్రైలర్ రిలీజ్ చేసినప్పుడే ఓ తప్పుడు వీడియోను వైరల్ చేశారు. థియేటర్‌లో హీరో ట్రైలర్ ఈవెంట్ కు అక్కడ జనాలు లేరని, మూలన కూర్చుని బాధపడుతున్నట్టుగా వీడియో ఒకటి షేర్ చేసి ట్రోలింగ్ చేశారు. నిజమా అబద్ధమా అని తెలుసుకోకుండా, చూసుకోకుండా వైరల్ చేసేశారు. ఇలాంటి నెగిటివ్ ట్రోలింగ్ మధ్య ఆ మూవీ వచ్చింది. రిలీజ్ తర్వాత కూడా అదే నెగిటివ్ ట్రెండ్ కంటిన్యూ అయింది. పరిణామాలపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడిన మాటలు ఇప్పుడు ప్రతీ ఒక్కరిని కదలిస్తున్నాయ్. ట్రోలింగ్ సినిమాను చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. నెగిటివ్ ట్రోల్స్ వల్ల తెలుగు సినిమా ఇండస్ట్రీ పరువు పోతుందని దయచేసి ఇది మానుకోవాలని సూచించాడు. తెలుగు సినిమా ట్రోలింగ్ చూస్తుంటే భయంగా ఉందని అదే సమయంలో సిగ్గుగా ఉందని తమన్ ఆవేదన వ్యక్తం చేయగా అతని మాటలు తనను కదిలించాయని చిరంజీవి ట్వీట్ చేశారు. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామాజిక సమస్య ఏదైనా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం అవతలి వ్యక్తుల మీద ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని సూచించారు. మాటలు ఫ్రీనే అని ఐతే అవి ప్రేరేపించగలవని, ఆ మాటలే నాశనం చేయగలవని ఇందులో మీరు ఏమి చేయాలనుకుంటున్నారో ఎంచుకోండి అంటూ రాసుకొచ్చారు. దీంతో ఇప్పుడు ట్రోలింగ్ వ్యవహారం మళ్లీ తెరమీదకు వచ్చింది. సోషల్‌మీడియా వాడకం పెరిగిపోయాక దిక్కుమాలిన దరిద్రాలన్నీ మొదలయ్యాయ్. ఏ హీరో సినిమా అయినా అందరి ఫ్యాన్స్ కలిసి ఎంజాయ్ చేసే వాళ్లు ఒకప్పుడు. అలాంటిది ఇప్పుడు తమ హీరోనే గొప్ప అని అర్థం లేని యుద్ధానికి దిగుతున్నారు. అక్కడితో ఆగుతున్నారా అంటే ఓవరాల్‌గా సినిమాను చంపేస్తున్నారు. ఇప్పుడు గేమ్ ఛేంజర్ అని మాత్రమే కాదు. గతంలో చాలా మంది హీరోల విషయంలో ఇదే జరిగింది. ఏం పాపం చేశా, ఎందుకిలా అంటూ కిరణ్ అబ్బవరంలాంటి వాళ్లు స్టేజీ మీదే ఎమోషనల్ అయ్యారు. మరికొందరు అయితే నెక్స్ట్ సినిమా ఒప్పుకునేందుకు కూడా ఆలోచిస్తున్నారు. హీరోల మనోధైర్యాన్ని ట్రోలింగ్ ఇంతలా దెబ్బతీస్తోంది. ఆ హీరో అంటూ వాడు ఈ హీరో అంటూ వీడు ఎవడికి వాడు హీరో పేరు చెప్పుకొని విలన్‌గా మారుతున్నాడు. సినిమా ప్రాణం తీస్తున్నారు. దీంతో ఈ ఫ్యాన్ వార్ నిర్మాతలకు ప్రాణసంకటంగా మారుతున్న పరిస్థితి. తమ అభిమాన హీరో కోసం ఫ్యాన్స్ మిగిలిన హీరోలపై విషం చిమ్ముతూ చేస్తున్న ప్రచారంతో కొన్ని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తాపడుతున్న పరిస్థితి. అసలే ఓటీటీ కాలం ప్రేక్షకుడిని థియేటర్‌కు తీసుకురావడమే గగనం అయింది. అలాంటిది ఈ నెగిటివ్ ట్రోలింగ్ థియేటర్‌కు వెళ్లాలన్న కోరికలను కూడా చంపేస్తోంది. ఇండస్ట్రీ మీద ఎఫెక్ట్ చూపిస్తోంది. ఒకసారి ఒక హీరో సినిమాపై మరో హీరో అభిమానులు నెగెటివిటీ ప్రచారం చేస్తే ఆ హీరో వంతు వచ్చినప్పుడు తాము అదే చేస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. సినిమా అలా రిలీజ్ అవగానే ఇలా నెగిటివ్ ట్రోలింగ్ స్టార్ట్ చేస్తున్నారు. వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. నెగిటివ్ రివ్యూలు ఇస్తున్నారు. ఇలా ఫ్యాన్ వార్‌తో టాలీవుడ్‌లో నాన్సెన్స్ ఎక్కువైపోయింది. తెలుగు సినిమా గురించి ప్రపంచం మాట్లాడుకుంటున్న సమయంలో మన పరువు మనమే తీసుకున్నట్లు అవుతోంది. తమన్ చెప్పింది అదే. అర్థం చేసుకోండని చిరు సూచించింది కూడా అదే. గేమ్ ఛేంజర్ మూవీ విషయంలోనే కాదు గతంలో చాలాసార్లు ఇలానే జరిగింది. ఈ టార్చర్ తట్టుకోలేక కొందరు దర్శకులు, హీరోలు పోలీస్‌స్టేషన్ మెట్లు కూడా ఎక్కారు. థియేటర్‌కు ప్రేక్షకుడిని తీసుకురావడమే ఇబ్బందిగా మారుతున్న సమయంలో ఇండస్ట్రీని ఈ ట్రోలింగ్ మరింత దెబ్బతీస్తోంది. ఫ్యాన్ వార్ అనేది ఓవరాల్‌గా ఇండస్ట్రీకే సవాల్‌గా మారింది. పరిస్థితి ఇలానే కొనసాగితే సినిమా ఇండస్ట్రీ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌ను అభిమానం పేరుతో కొందరు అడ్డగోలుగా వాడేస్తున్నారు. తమ హీరోను హైలైట్ చేస్తూ ఇంకో హీరోను టార్గెట్ చేస్తున్నారు. ఫ్యాన్ వార్‌కు తెరతీస్తున్నారు. ఒకరకంగా కోలీవుడ్ కల్చర్‌ను టాలీవుడ్‌లోనూ తీసుకువస్తున్నారు. ఇది నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. తమన్ ఆవేదన కూడా అదే. ఇకపై సినిమా అవకాశాలు వస్తాయో రావో కూడా అర్థం కావడం లేదు అన్నాడంటే ట్రోలింగ్ మధ్య ఇండస్ట్రీ ఎంతలా నలిగిపోతుందో అర్థం చేసుకోవచ్చుఓ స్టార్ హీరో సినిమాకు ఎంత పాటిజివిటీ కనిపిస్తుందో అంతే స్థాయిలో నెగెటివిటీ వస్తుంది. ఒక్కసారిగా యాంటీ ఫ్యాన్స్ అంతా కలిసి మూవీని ట్రోలింగ్ స్టార్ చేస్తే ఎలా ఉంటుంది అనడానికి గేమ్ ఛేంజర్ బెస్ట్ ఎగ్జాంపుల్. మొదటిరోజే ఊఆ ప్రింట్‌తో సినిమాను లీక్ చేసి పడేశారు. థియేటర్‌లోనే ట్రోలింగ్ వీడియోలు, రీల్ వీడియోలు చేస్తున్నారు. పని గట్టుకుని మరీ పాతాళంలోకి తొక్కేయాలని చూస్తున్నట్లు కనిపించింది. ఇప్పుడు గేమ్‌ఛేంజర్ మాత్రమే కాదు గతంలో చాలామంది హీరోలు ఈ ట్రోలింగ్ బారిన పడ్డారు. దేవర మూవీ మీద కూడా నెగిటివ్ ట్రెండ్ చేసారు. మహేష్ బాబు గుంటూరు కారం కూడా ట్రోలింగ్ బాధిత సినిమానే. కానీ చివరకు బాక్సాఫీస్ దగ్గర పర్వాలేదనిపించుకుంది. విజయ్ దేవరకొండ ఫ్యామిలీస్టార్ అయితే ట్రోలింగ్‌లో కొట్టుకుపోయింది. ప్రస్తుతం బాక్సాఫీస్ రెస్పాన్స్ కంటే సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌తోనే సినిమా రిజల్ట్స్ డిసైడ్ అవుతున్నాయ్. ఒక సినిమా రిలీజ్ చేస్తున్నారంటే ప్రమోషన్స్ ఎలా ఉండాలని ప్లాన్ చేసుకునే వాళ్లు ఇప్పటివరకు. ఇప్పుడు సీన్ మారిపోయింది. నెగిటివ్ ట్రెండ్‌ను ఎలా కంట్రోల్ చేయాలి, ట్రోలింగ్ ఎలా ఆపాలన్నది నిర్మాతలకు తలపోటుగా మారింది. ఇప్పుడున్న సోషల్ మీడియా కాలంలో నెగెటివిటీని దాటుకొని సినిమా నిలబడటం అంటే మామూలు విషయం కాదు. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా సరే ఈ ట్రోలింగ్‌ను దాటుకుని సినిమాను నిలబెట్టుకోవాల్సి ఉంటుంది.

ఇష్టమైన హీరోను మరీ ప్రేమించే ఫ్యాన్స్ మిగిలిన హీరోలపై అసహ్యం కలిగించే కామెంట్స్ చేస్తున్నారు. దీంతో జనరల్ ఆడియన్స్ ఇన్‌ఫ్లూయెన్స్ అవుతున్నారు. అంతే కాదు ఆ సినిమాలు చూడ్డానికి కూడా ముందుకు రావడం లేదు. ఇది ఓవరాల్‌గా సినిమా కలెక్షన్లు, రిజల్ట్ మీద ఎఫెక్ట్ చూపిస్తోంది. ఫ్యాన్ వార్ కంట్రోల్‌లో ఉండాలంటే హీరోలు బాధ్యత తీసుకోవాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఒకరి సినిమా ఈవెంట్లకు, ప్రోగ్రామ్‌లకు మరొక హీరో రావడం, ఇలా తామంతా ఒకటే అనే విషయాన్ని హీరోలు ప్రేక్షకుల్లోకి తరుచూ తీసుకెళ్తే ఫ్యాన్స్ మధ్య విభేదాలు తగ్గే అవకాశాలు ఉంటాయని, ఫ్యాన్ వార్‌కు బ్రేక్ పడుతుందని, దీంతో నెగిటివ్ ట్రోలింగ్ కూడా కంట్రోల్ అవుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్

# ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ కుమార్ కు జీవితఖైదు

**పెన్ పవర్ డెస్క్:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్ కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్ కి శిక్ష ఖరారైంది. సంజయ్ రాయ్ కి కోల్ కతా సీల్దా కోర్టు జీవితఖైదు విధించింది. బీఎన్ఎస్ సెక్షన్లు 64, 66, 103/1 కింద సంజయ్ రాయ్ కి జీవితఖైదు విధించారు. మరణించేవరకు దోషిని జైలులోనే ఉంచాలని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు. అతడికి రూ.50 వేల జరిమానా కూడా విధించారు.

అంతేకాదు, బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. అయితే, ఈ పరిహారం తీసుకునేందుకు మృతురాలి తల్లిదండ్రులు నిరాకరించారు. పరిహారం కాదు... మాకు న్యాయం కావాలి అని వారు స్పష్టం చేశారు.

గతేడాది ఆగస్టు 9న విధుల్లో ఉన్న ట్రైనీ వైద్యురాలిపై సంజయ్ రాయ్ అత్యాచారానికి పాల్పడి హత్య చేసినట్టు నిరూపణ అయింది. ఈ కేసులో అనేక మలుపులు చోటుచేసుకున్నాయి. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ పై కూడా అనుమానాలు కలిగాయి. ఈ కేసులో తొలుత కోల్ కతా పోలీసులు విచారణ చేపట్టగా, అనంతరం సీబీఐ దర్యాప్తు సాగించింది. అన్ని ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం... పోలీసు వాలంటీరు సంజయ్ రాయ్ ని దోషిగా నిర్ధారించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ 120 మందికి పైగా సాక్షుల నుంచి వాంగ్మూలం తీసుకుంది.

శిక్ష ఖరారు సందర్భంగా.... ఇది అత్యంత అరుదైన కేసు అని, దోషికి ఉరిశిక్ష వేయాలని సీబీఐ వాదించింది. అయితే, అత్యంత అరుదైన కేసు అనే అంశంపై కోల్ కతా సీల్దా కోర్టు సీబీఐతో విభేదించింది.

# నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ డిమాండ్లు...

- మొదటి పేజి తరువాయి

నేతలను ఆదేశించింది. మీడియా ముందు ఎవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేసింది. ఏ అంశమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుని, నిర్ణయం తీసుకుంటారని తెలిపింది. వ్యక్తిగత అభిప్రాయాలను బయటకు వెల్లడించవద్దని పేర్కొంది. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ల నేపథ్యంలో జనసేన వర్గీయుల నుంచి కౌంటర్ అటాక్ మొదలయింది. "లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయండి... అందులో తప్పేమీ లేదు... పవన్ కల్యాణ్ ను సీఎం చేయండి" అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయింది. అత్యుత్సాహం వద్దంటూ టీడీపీ నేతలకు సూచించింది.

# ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ...

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ లో ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్... స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేశ్ తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీ ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన %ా+ూ% బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు.

2007లో స్థాపితమైన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ 'ఉడ్స్ శంషాబాద్' ప్రాజెక్టులో 153 వృక్షజాతులకు చెందిన 4.5 లక్షల చెట్లతో అతిపెద్ద 'మియావాకీ ఫారెస్టు'ను సృష్టించిందని తెలిపారు. పర్యావరణ సహిత లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. శంషాబాద్ ప్రాజెక్ట్ విస్తరణ, గోవా వుడ్స్ ప్రాజెక్ట్, %ా+ూ% బ్రాండెడ్ గోల్ఫ్ సిటీ ఏర్పాటు తమ సంస్థ భవిష్యత్ లక్ష్యాలుగా వారు వివరించారు.

తాము పీజీఏ కొలాబరేషన్ తో గోల్ఫ్ సిటీ ఏర్పాటు చేస్తున్నందున ఆ సంస్థ గోల్ఫ్ నిపుణులను ధృవీకరించడమేగాక ప్రధాన టోర్నమెంట్లను నిర్వహిస్తుందని తెలిపారు. పీజీఏకు ప్రపంచవ్యాప్తంగా 14 దేశాలలో 17 బ్రాండెడ్ ప్రాపర్టీలు ఉన్నాయని, దాదాపు 29 వేల మంది సభ్యులను కలిగి ఉండగా, వారు 60 దేశాలలో గోల్ఫ్ పరిశ్రమలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని చెప్పారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ... ఏపీ రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలుచేయడమేగాక దేశంలోని మరే రాష్ట్రంలో లేనివిధంగా ప్రోత్సహకాలను అందజేస్తోందని చెప్పారు. పూర్తిస్థాయి బ్లూప్రింట్ తో వస్తే 15 రోజుల్లో ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు అన్ని అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు.

# జగన్ బెయిల్ రద్దుపై రఘురామ పిటిషన్ పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- మొదటి పేజి తరువాయి

గతంలో విచారణ జరిపిన జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం నుంచి జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనానికి మార్చింది. గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనం ముందు రఘురామ తరపు న్యాయవాది శ్రీనివాసన్ వాదించారు. గత పదేళ్లుగా ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ ను కూడా డిస్పోజ్ చేయలేదని చెప్పారు. సీబీఐ, నిందితులు కుమ్మక్కై కేసును ఒక్క అడుగు కూడా కదలనీయడం లేదని అన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లపై ఎలాంటి నిర్ణయాలను వెలువరించకుండానే ఐదుగురు జడ్జీలు బదిలీ అయ్యారని... ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ పై కూడా నిర్ణయం వెలువరించకుండానే జడ్జిలు బదిలీ కావడంలో కుట్రకోణం దాగి ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామని... అయితే బదిలీ సాధ్యం కాదని గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని... అందువల్ల కేసు విచారణ పూర్తి స్థాయిలో జరగాలని కోరుకుంటున్నట్టు రఘురామ న్యాయవాది తెలిపారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్ పై ఉన్నారని... సుప్రీంకోర్టు, హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు

ఇచ్చినప్పటికీ ట్రయల్ లో జాప్యం జరుగుతోందని... కేసులో వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరపున న్యాయవాది కోరారు. ఈ కేసును హైకోర్టు మానిటర్ చేస్తోందని... కేసు అక్కడ పెండింగ్ లో ఉందని జగన్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఈ క్రమంలో విచారణను వచ్చే సోమవారానికి ధర్మాసనం వాయిదా వేసింది.

# అదే వైసీపీ కుటుంబ సభ్యులు చంద్రబాబుపై నీళ్ల బాటిల్ వేశారు

- మొదటి పేజి తరువాయి

ఈ నెల 11న టీడీపీ కార్యకర్త మృతి చెందితే పరామర్శ కోసం గోపాలపురం గ్రామానికి వెళ్లానని... అక్కడ ప్రభుత్వం వేసిన సిమెంట్ రోడ్డుపై వైసీపీకి చెందిన ఒక కుటుంబ సభ్యులు ముళ్ల కంచె అడ్డంగా వేశారని.... స్థానికులు ఆ కంచెను దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. తాను ఆ కంచెను తొలగించానని.... దీంతో ఆ వైసీపీ కుటుంబ సభ్యులు తనను టార్గెట్ చేశారని.... ఆత్మహత్యాయత్నం చేసి రాద్ధాంతం చేశారని మండిపడ్డారు. అదే వైసీపీ కుటుంబం 2013లో చంద్రబాబుపై నీళ్ల బాటిల్ వేసిందని చెప్పారు. మాజీ మంత్రి జవహర్, మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ వాహనాలపై

దాడులు చేశారని తెలిపారు. ఆరోజు జరిగిన పరిణామాల గురించి క్రమశిక్షణ కమిటీకి వివరించానని చెప్పారు. జరిగింది ఒకటైతే... సోషల్ మీడియాలో మరో ప్రచారం జరుగుతోందని అన్నారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న ముళ్ల కంచెను తొలగించడమే నేను చేసిన తప్పా? అని ప్రశ్నించారు.

# మంత్రి లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి...

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో మంత్రి నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తున్న విషయం తెలిసిందే. యువగళం పేరిట పాదయాత్ర చేపట్టి.. పార్టీని అధికారంలోకి తేవడంలో లోకేశ్ కృషి చేశారని, అన్ని విధాలా ఆయన ఉప ముఖ్యమంత్రి పదవికి అర్హుడని టీడీపీ ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. ఇప్పుడు ఇదే విషయమై హోంమంత్రి అనిత స్పందించారు. సింహాచలంలో పర్యటిస్తున్న హోంమంత్రి మీడియాతో మాట్లాడారు. "అంతా దైవేచ్ఛ. నుదిటిపై రాసి ఉన్నది ఎవరూ తీయలేరు. లోకేశ్‌కు రాసిపెట్టి ఉందేమో చూద్దాం. నాకైనా, లోకేశ్‌కైనా దేవుడు ఆశీర్వదిస్తేనే పదవులు వస్తాయి. మాతో పాటు అందరూ దేవుడిని కోరుకుంటే ఎలాంటి పదవులైనా వస్తాయి" అని అన్నారు. ఇక విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం భారీ ప్యాకేజీ ప్రకటించడం మంచి పరిణామం అని హోంమంత్రి పేర్కొన్నారు.

# గవర్నర్ ప్రతిభా పురస్కారాల జాబితాను ప్రకటించిన గవర్నర్ కార్యాలయం

- మొదటి పేజి తరువాయి

కూడిన జాబితాను గవర్నర్ కార్యాలయం వెల్లడించింది.

వివిధ రంగాల్లో సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ పురస్కారాలను అందించనున్నారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాలలో గత ఐదేళ్ళుగా సేవలు అందిస్తున్న వారికి ప్రతిభా పురస్కారాలను అందిస్తారు.

అవార్డు కింద రూ.2 లక్షలతో పాటు జ్ఞాపికను అందిస్తారు. అవార్డుకు ఎంపికైన వారిలో దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజీ దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగరావు–పీ.బీ.కృష్ణభారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్‌ను ఎంపిక చేశారు.

# మీరు పార్టీ లైన్ దాటుతున్నారని కొలికపూడికి స్పష్టంగా చెప్పాం

- మొదటి పేజి తరువాయి

చెప్పిందని వెల్లడించారు. కొలికపూడి ఏడు నెలల వ్యవధిలో రెండు ఘటనల్లో రెండు సార్లు క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారని వర్ల రామయ్య తెలిపారు. కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఇదే విషయాన్ని కొలికపూడికి కూడా చెప్పామని అన్నారు. త్వరలోనే కొలికపూడిపై నివేదిక రూపొందించి సీఎం చంద్రబాబుకు సమర్పిస్తామని చెప్పారు.

తెలుగుదేశం పార్టీలో ఎవరైనా ఒకటేనని... కార్యకర్త అయినా, ఎమ్మెల్యే అయినా క్రమశిక్షణ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

# జగన్ మీకు దత్తపుత్రుడు... 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్

- మొదటి పేజి తరువాయి

వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అని అమిత్ షా అన్నారని... ఐదేళ్ల పాటు విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అని ప్రశ్నించారు. "ఆ ఐదేళ్లు కేంద్రంలో ఉన్నది మీరే కదా? రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే ఒక్కనాడైనా అడిగారా? రాజధాని లేని రాష్ట్రంగా 5 ఏళ్లు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? ఇష్టారాజ్యంగా రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? సొంత బాబాయి హత్య కేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే... కేంద్ర హోం మంత్రిగా మౌనంగా ఎందుకున్నారు? భారీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయటపెట్టారా?" అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాటు జగన్ మీకు దత్తపుత్రుడు, ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ, పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్, రాష్ట్రంలో సహజ వనరులను 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్ అని షర్మిల దుయ్యబట్టారు. మీ ఇష్టారాజ్యంగా 5 ఏళ్లు వైసీపీని వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారని అన్నారు. 2019–2024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్ అయితే... కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమేనని షర్మిల చెప్పారు. 10 ఏళ్ల పాటు విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి, ఇప్పుడు అండగా ఉంటాం, రూ. 3 లక్షల కోట్లు ఇస్తాం, పూర్వవైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనమని అన్నారు. మీ వ్యాఖ్యలకు మీరు కట్టుబడి ఉంటే, మీకు దమ్ముంటే... గత ఐదేళ్ల వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఎయిర్ పోర్టు వద్దనడంలేదు... కానీ!

- మొదటి పేజి తరువాయి

అలాగని ఎయిర్ పోర్టును కూడా వద్దనడంలేదని, అయితే, సారవంతమైన సాగుభూమిలో ఎయిర్ పోర్టు నిర్మించడం సబబు కాదని అన్నారు. ఎయిర్ పోర్టు నిర్మించేందుకు ఎంచుకున్న ప్రదేశమే సమస్యగా ఉందని, మరో చోట ఎయిర్ పోర్టు నిర్మిస్తే ఎవరికీ అభ్యంతరం లేదని వివరించారు.

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా




# పోలీసులు ఓపికగా సమస్యలు వినాలి

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

## గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపండి

## ఛార్జ్ షీట్ల విషయంలో అలసత్వం వహించద్దు

## హోం మంత్రి అనిత

**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 20 :** గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను హోం మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోపాలపట్నం పీఎస్ ను మంత్రి తనిఖీ చేసిన సమయంలో విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రతబాగ్చివిడియో కాన్ఫరెన్స్ లో (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) (పి జి ఆర్ ఎస్) నిర్వహిస్తుండగా, హోం మంత్రి అనిత పాల్గొని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిపీని ఆదేశించారు. పోలీసులకు హోంమంత్రి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను పరిశీలించి, రౌడీ షీటర్ల వివరాలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించారు. ఛార్జ్‌షీటు విషయంలో ఆలస్యం చేయవద్దని, ట్రాఫిక్, పార్కింగ్‌పై దృష్టి సారించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజల కష్టం వినాలన్నారు. ఫిర్యాదుదారులకు ఇబ్బంది లేకుండా త్వరగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాఫీలను వెంటనే అందజేయాలని ఆదేశించారు. ప్రజలతో మాత్రం దురుసుగా ప్రవర్తించవద్దన్నారు. వేపగుంట నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు హోంమంత్రి. సింహాచలం ఆలయంలో పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మహిళా కానిస్టేబుల్స్‌తో మాట్లాడి, వారి యోగక్షేమాలను హోంమంత్రి అనిత అడిగి తెలుసుకున్నారు.

# అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

**జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి**



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 20**: దీపం-2 ఉచిత గ్యాస్ పథకం కింద లబ్దిదారులకు అందిస్తున్న గ్యాస్ సిలెండర్లకు చెల్లించాల్సిన అసలు బిల్లుకు అదనంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి తెలిపారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులు అయిన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి మూడు (3) గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా పంపిణీ చెయ్యడము జరుగుతున్నదన్నారు. నిర్దేశించిన ధరల ప్రకారం 15కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ డెలివరీ ఉచితంగాను, 15 కిలోమీటర్ల పరిధిదాటినచో ముప్పది రూపాయలు మాత్రమే వినియోగదారులు చార్జి చెల్లించాలన్నారు. అదేవిధముగా లబ్దిదారులు దీపం-2 ఉచిత గ్యాస్ పథకం కింద చెల్లించాల్సిన ఆసలు బిల్లుకు అదనంగా కొన్ని గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్ లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపధ్యములో గ్యాస్ పంపిణీదార్లు మరియు గ్యాస్ ఏజన్సీ ల ప్రాంతీయ సెల్స్ అధికారులతో సమావేశం నిర్వహించి, లబ్దిదారులనుంచి వచ్చిన ఫిర్యాదులు రుజువు అయిన యెడల సదరు గ్యాస్ ఏజెన్సీల పై తగు చర్యలు తీసుకోనబడునని హెచ్చరించడమైనదన్నారు. జిల్లాలో గల గ్యాస్ పంపిణీదార్లు తమ డెలివరీ బాయ్ లు ఖచ్చితంగా, సక్రమంగా గ్యాస్ సిలెండర్లు డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి అవకతవకలు జరుగకుండా, అదనంగా రుసుంలు వసూలు చేయకుండా నియంత్రించాలని ఆదేశించడమైనదని తెలిపారు. అదేవిధంగా ఎలాంటి పిర్యాదు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పౌర సరఫరాలశాఖ క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. కావున లబ్దిదారులు ఈ పథకం కింద ఏ ఒక్కరూ ఎటువంటి అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజెన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినచో పౌర సరఫరాల విభాగపు టోల్ ఫ్రీ బరు 1967 కు లేదా ఆయిలు కంపెనీల ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటరు 1800 2333555 అనే నెంబర్లుకి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) ద్వారా కూడా ఫిర్యాదు చెయ్యవచ్చునని జాయింటు కలెక్టరు తెలిపారు. కావున జిల్లాలో గల గ్యాస్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం





నియోజకవర్గ ప్రజల నుంచి స్వీకరింతుమ్మడి సంధ్యారాణి

**కురుపాం / సాలూరు, పెన్ పవర్, జనవరి 20 :**

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకొనే స్వాతంత్ర్యం వచ్చిందని, నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. సోమవారం సాలూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో మంత్రి పాల్గొని 139 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాలకు చెందిన అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉండే సమస్యలను తక్షణ పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ప్రతీ సమస్యను జిల్లా అధికారుల సమక్షంలో పరిష్కరిస్తామని, గత ప్రభుత్వంలో భూసమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని మంత్రి తెలిపారు, ప్రజావేదికలో ఎక్కువగా భూసమస్యలు, ఇళ్ళ పట్టాలు, పింఛన్లు, టిడ్కో గృహాలు, రహదారులు, త్రాగునీరు తదితర సమస్యలకు చెందిన అర్జీలు వచ్చాయని ఆమె స్పష్టం చేశారు. వచ్చిన అర్జీలలో కొందరి సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావడంతో అర్జీదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలియచేసారు.

ప్రజావేదికలో పరిష్కారం కాని సమస్యలను ప్రాదాన్యత క్రమంలో పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాగా వచ్చిన అర్జీలలో కొన్ని అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

సాలూరు పట్టణంలో గత టీడీపీ హయాంలో 365 చ.అ. టిడ్కో ఇల్లు మంజూరుకాగా, రూ.12,500లు చొప్పున మూడు డీడీలు ఇచ్చామని, కానీ నేటికీ ఇల్లు ఇవ్వలేదని, కావున తమకు ఇళ్ళు ఇప్పించాలని 13వ వార్డు నుంచి పప్పుల లక్ష్మి, ఎం.కనకదుర్గ,ఎం.కృష్ణవేణి,ఎల్.కల్పన,పి.పార్వతి,డి.తిరుపతమ్మ,ఆర్.సరస్వతి,పి.గౌరి,జి.రేవతి తదితరులు మంత్రికి వివరిస్తూ దరఖాస్తును అందజేశారు

సాలూరు పెదకోమటి పేట 26వ వార్డు నుంచి కటమ పరమేశ్వరరావు మంత్రికి అర్జీని అందజేస్తూ తనకు 62 ఏళ్ల వయసు అయినప్పటికీ ఇంతవరకు పింఛను మంజూరు కాలేదని, కావున పింఛను మంజూరుచేయాలని కోరారు.

సాలూరు 9వ వార్డు ముత్తారసు వీధిలో నివాసముంటున్న ఎస్.తిరుపతిరావు అర్జీని అందిస్తూ, తనకు 15 నెలల క్రితం పక్షవాతం వచ్చిందని, సదరన్ సర్టిఫికేట్ లేకపోవడం వలన పింఛను రావడం లేదని, కావున సదరన్ సర్టిఫికేట్ ఇప్పించి, పింఛను మంజూరుచేసి ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, సాలూరు మున్సిపల్ కమీషనర్ సిహెచ్.సత్యనారాయణ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై.సత్యం నాయుడు, ఐటీడీఏ ఏపిఓ పి.మురళీధర్, సాలూరు, పాచిపెంట, మక్కువ తహశీల్దార్లు ఎన్.వి.రమణ, డి.రవి, షేక్ ఇబ్రహీం,మండల అభివృద్ధి అధికారులు పాత్రో, రమాదేవి, స్వరూపా రాణి, డిఎల్డిఓ రమేష్ రమణ, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ వి.చిట్టిబాబు మెడికల్ ఆఫీసర్ శివకుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పునరావృత అర్జీల పై అధికారులదే బాధ్యత





| | PGRS MONDAY GRIEVANCES STATUS REPORT AS ON 20-01-25 | |
|---|---|---|
| | PGRS - Registered petitions(Department wise) | |
| Sl.No. | DEPARTMENT | No.of. PGRS petitions |
| 1 | REVENUE | 76 |
| 2 | GVMC | 65 |
| 3 | POLICE | 15 |
| 4 | OTHERS DEPARTMENTS | 81 |
| | TOTAL PETITIONS | 237 |

**అర్జీలు వచ్చిన 24 గంటలలోపు ఓపెన్ చేసి విచారణ చేపట్టి**

**పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం లో 237 విజ్ఞప్తులు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి 20 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంట లలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉద యం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చే సిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీ సుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవా నీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శా శ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికా రులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, స మస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరి ష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరా వృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలి పారు.అధికారులతో సమీక్ష సమావేశం.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముం దుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత ని స్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వ చ్చే అర్జీలను జిల్లాస్థాయి అధికారులు అత్యం త ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మా ట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో అధికంగా 165 రీ-ఓపెన్ అర్జీలు రావడం పట్ల అధికారులపై కలె క్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారా న్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిం దంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు,జిల్లా యంత్రాంగా న్ని అభినందించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా పర్యటనను,జనవరి 18 మరి యు 19 తేదీలలో సౌత్ జోన్-2 జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ లను నిర్వహించడంలో కీలకంగా వ్య వహరించి విజయవంతం చేసిన జిల్లా అధికారు లను, సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు.సోమవారం నిర్వహించిన ప్ర జా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 237 వినతులు అం దాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 76 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 15, జీవీఎంసీ సంబంధించి 65 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 81 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికా రులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొ న్నారు



# ఆర్జీలపై తక్షణ చర్యలు తీసుకోండి





- పీజిఆర్ఎస్ కు 68 వినతులు
- కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 20 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 68 వినతులు వచ్చాయని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి జిల్లా అధికారులను కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు తెలిపారు. పరిష్కారమైన అర్జీలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, అర్జీలు పునఃప్రారంభం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అందిన కొన్ని అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

గుమ్మలక్ష్మీపురం మండలం చింతలపాడు గ్రామానికి చెందిన ఎన్.సింహాచలం ఎల్విన్ పేట, గుమ్మలక్ష్మీపురం పంచాయితీల్లోని అక్రమ కట్టడాలను తొలగించాలని వినతి పత్రాన్ని అందజేశారు.

తమ ఇంటి ప్రక్కన ఉన్న హెచ్.టి లైన్ కరెంటు స్తంభాలు తమ ఇంటిపైకి వాలి ఉండటం వలన ఇంటిపైకి వెళ్ళలేకపోతున్నామని, ఈ విషయాన్ని విద్యుత్ శాఖ సిబ్బందికి పలుమార్లు వివరించినా ఫలితం లేదని, కావున దీనిపై చర్యలు తీసుకోవాలని గరుగుబిల్లికి చెందిన ఎన్.చంద్రశేఖర రావు అర్జీని అందించారు.

తమ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 127/సిలో గల 0.78 సెంట్లు భూమిని పట్టాదారు పాస్ పుస్తకంలో నమోదుచేయాలని కురుపాం నుంచి ఎం.వాసుదేవరావునాయుడు దరఖాస్తు అందజేశారు.

పార్వతీపురం మండలం డోకిశీల గ్రామ పంచాయతీలో సుమారు 4 ఎకరాల్లో ఉన్న భూమిని ప్రభుత్వం వారు సర్వే చేయించి 1బి, పాస్ పుస్తకాలు మంజూరుచేయాలని బి. నారాయణ రావు కోరారు.

సాలూరు మండలం అన్నంరాజువలస నుంచి ఎం.ఎల్లమ్మ అర్జీని ఇస్తూ తనకు జీవనాధారం నిమిత్తం మేకల పెంపకం కొరకు సబ్సిడీతో కూడిన రుణాన్ని మంజూరుచేయాలని దరఖాస్తు అందించారు.

గరుగుబిల్లి మండలం బురదవెంకటా పురం నుంచి బి.సత్యంనాయుడు గత రెండు మాసాలుగా తనకు పింఛను అందడం లేదని, కావున దాన్ని మంజూరుచేయాలని దరఖాస్తును ఎస్డీసీకి అందజేశారు.

గరుగుబిల్లి మండలం పెదగుడబకు చెందిన ఎన్.తేరిజమ్మ అర్జీని ఇస్తూ తనకు వితంతు పింఛను ఇప్పించాలని కోరారు.

గరుగుబిల్లి నుంచి కె.సత్యంనాయుడు అర్జీని ఇస్తూ తనకు చెవిటి మిషన్ మంజూరుచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కర రావు,ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు,జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, జిల్లా మత్స్య శాఖాధికారి వి.తిరుపతయ్య, జిల్లా గ్రామీణ నీటిసరఫరా విభాగం కార్య నిర్వాహక ఇంజినీర్ ఒ.ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి వి.వి.నగేష్ బాబు, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ఎస్.కృష్ణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే..






**కురుపాం / గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్, జనవరి – 20.**కురుపాం ,గుమ్మ లక్ష్మీపురం మండలాల్లో ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే తోయక జగదీ స్వరి కురుపాం, లక్కగూడ గ్రామాల్లో సోమవారం నాడు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ప్రభుత్వ విప్ , కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఈ నెల 20 నుండి 31 వరకు నిర్వహిస్తుందని, పశువైద్యులు రైతుల వద్దకే వచ్చి పశువులకు, మేకలకు వైద్యం అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పశు, గొర్రెల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జె.డి మన్మధ రావు, డా: శైలజ, స్థానిక సర్పంచ్ సూర్యారావు, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, కురుపాం కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపీపీ రమణ మూర్తి, మాజీ ఏ.ఎం. సి చైర్మన్ రంజిత్, చందక రామకృష్ణ, మిన్న, సాయి, కర్రి శ్రీనివాసరావు, స్థానిక సీనియర్ నాయకురాలు కడ్రక కళావతి, పశు వైద్యాధికారి లక్ష్మణరావు, భూషణ్, రాజేష్, మన్మధ, పశు సంవర్ధకశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహా ఉద్యోగిని కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఎ.స్బి.ఐ క్యాజువల్ అండ్ అవుట్సోర్సింగ్
- సిబ్బంది ఒక్కరోజు వేతనం కుటుంబానికి ఆర్థిక సహాయం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 20** :స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాంట్రాక్ట్ ఔట్ సో ర్సింగ్ మరియు క్యాజువల్ వర్కర్స్ తమ సహా ఉద్యోగిని అయినా మజ్జి ఉమామహేశ్వరి తన భర్త కీ.! శే.!! మజ్జి లక్ష్మీనారాయణ రెడ్డి అకాల మరణం చెందారు, ఉమామహేశ్వరి కుటుంబా నికి ఆర్థిక సహాయంగా తోట ఉద్యోగులం దరూ ఒక్కరోజు వేతనాన్ని జనవరి 19 న జరిగిన ప్రథమ సంతాప సభకు విశాఖ జిల్లాఎస్.బి.ఐ.ఔట్సోర్సింగ్ మరియు క్యాజువల్ వర్కర్స్ హాజరయ్యి తమ తోటి కుటుంబానికి ఆదుకోవ లసిన బాధ్యతగా కొంత నగదును చిరు సహకా రంగా ఎస్.బి.ఐ బ్యాంక్ లో వేసి బాండ్ రూపం గా మార్చి ఉమామహేశ్వరి కుటుంబానికి అంద జేశారు.

ఈ కార్యక్రమంలో 45 బ్రాంచులు వర్కర్స్ పాల్గొ న్నారు

## మత్స్య సహకార సంఘాలకు శత శాతం సబ్సిడీ పై 2,48,500 చేప పిల్లల పంపిణి...

:వట్టి గెడ్డ, గుజ్జువాయి రిజర్వాయర్ మత్స్య కారులు సద్వినియోగం చేసుకోవాలి కోరిన అధికారులు.





**కురుపాం/జియ్యమ్మవలస: పెన్ పవర్, జనవరి–20.**

ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు సోమవారం గిరిజన ఉప ప్రణాళిక నిధులు తో కురుపాం మండలం లోని గుంజువాయి రిజర్వాయర్ , జియ్యమ్మ వలస మండలం లోని వట్టిగెడ్డ రిజర్వాయర్ పరిధి లో ఉన్న మత్స్యకార సహకార సంఘాలకు చెందిన సభ్యులకు 2 లక్షల 48 వేల 500 చేప పిల్లల ను శత శాతం సబ్సిడీ పై మత్స్య కార శాఖ అధికారులు పంపిణి చేపట్టి, రిజర్వాయర్ లో వివిధ రకాల కు చెందిన చేప పిల్లల ను విడిచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, మత్స్య శాఖ అధికారులు, వట్టి గెడ్డ ఛైర్మెన్ ఎం.సత్యం నాయుడు, ట్రైబల్ సొసైటీ అధ్యక్షులు చిన్నారావు, గుజ్జువాయి సర్పంచ్ నాగేశ్వరరావు. తదితరుల పాల్గొన్నారు.

## జీ.వీ.ఎం.సీ ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్ మేళ






**ఆములగాడ ,పెన్ పవర్, జనవరి 20** :జీ.వీ.ఎం.సీ ఆధ్వర్యం లో నిర్వహించిన సర్వీస్ ప్రొవైడర్ మేళ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గణబాబు, అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ సర్వీస్ ప్రొవైడర్లకు శిక్షణ ఇచి హెూమ్ ట్రయాంగిల్ సంస్థ వారి యా ప్ ద్వారా సర్వీస్ ప్రొవైడర్లను ఆన్ బోర్డ్ చేయ డం జరుగు తుందని. మొదటి దశలో పురుష లకు వడ్రంగులు, ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, ఉపక రణాలు వీటిలో ఎసి, రిఫ్రిజిరేట ర్/వాషింగ్ మె షీన్ %డ% వాటర్ ప్యూరిఫైయర్, గీజర్ ఉంటాయని బ్యూటీషియన్స్ మహిళలు %డ%పురుషులు కేటగిరీల నందు సర్వీస్ ప్రొవైడర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో జోన్ – 5 కమిషనర్ రాము, ఏ.పీ.డి కృపానంద, దుర్గా ప్రశాంతి,బి.జె.పి నా యకులు పొలిమేర శ్రీను,నీలపు జోగి,నక్కా ల క్ష్మణరావు, ఉమ్మడి కూటమి నాయకులు జీవీ ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిల్లి పండగ సంబరాలు





**గుమ్మలక్ష్మీపురం జనవరి 20, పెన్ పవర్,** పార్వతిపురం మన్యం జిల్లా, గుమ్మ లక్ష్మీపురం మండలంలో గల లోవముఠా , గిరిజన కొండ దొర కులానికి చెందిన, విశ్వనాధపురం, లోవలక్ష్మీపురం, బుద్దెమ్మఖర్జ, దొరజమ్ము, గ్రామాల్లో సోమవారం నాడు... పిల్లి పండగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... గిరిజన కులాల్లో కొండదొర కులానికి ఈ పిల్లి పండగ ఆచార సాంప్రదాయం పూర్వికల నుండి ఉందని అన్నారు.

అదే విధంగా.... గిరిజన సంప్రదాయ ఆచారం ప్రకారం, కంది కొత్త పండుగ మా గిరిజనులకు ఎంత ముఖ్యమో, ఈ పిల్లి పండగ కూడా గిరిజన కొండ దొర కులానికి అంతే ముఖ్యమని తెలిపారు.

అంతేకాకుండా.... కంది కొత్త పండుగకు, సతరమ్మ, గొడ్డలమ్మ, జాకరమ్మ అనే కొండ దేవతలను కొలుసుకుంటూ బోగా భాగ్యలతో సంబరాలు చేస్తామో...అదేవిధంగా ఈ పిల్లి పండుగకు కూడా పంట నొద్దలు, వేటనొద్దలు అనే అడవిదేవతలను... కొలుసుకుంటూ, బోగా భాగ్యలుతో సంబరాలు చేస్తాము అని అన్నారు. ఈ పిల్లి పండ సంక్రాంతి పోయి వారం రోజులు తరువాత జరుపుకుంటామని వివరించారు....ఈ కార్యక్రమం లో విశ్వంధపురం గ్రామ పెద్దలు :- పూజారి:- ఎర్రపుదొర చిన్నప్పుదొర,ఎజ్జిరాలు :- గౌరమ్మ, ఏకాసి: పాడి. సింహాచలం, పాడి. సుదర్శనరావు, పాడి. ప్రసాదరావు, పాడి. నారాయణ రావు, మల్లెడ. నాగేశ్వరరావు,రామన్న దొర, తవిటి నాయుడు, రౌతు, జుగ్గు, సంతు,మరియు యూత్ :- కొండలరావు, రమేష్, చైతన్య, శివ, సాయి, నవీన్, చంటి, లవ, సతీష్, అనిల్, త్రినాద్,గణేష్,సురేష్, మురళీ, సంజీవ్ మరియు గ్రామ మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కాళీ బూడిదైన తాటాకిళ్ళు....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 20):** మండలంలో గల గునుపూడి గ్రామం దళిత కాలనీలో సోమవారం నిండుగొండ మరినమ్మ అనే రుద్దురాలు తాటాకిల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా ఖాళీ బూడిదయింది. దీనివలన సుమారు లక్ష 50 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని తెలిపింది. తాటాకు ఇల్లు పూర్తిగా ఖాళీ బూడిద అవ్వడం వల్ల తనకున్న వంట సామాగ్రి,బట్టలు,టీవీ,ఫ్యాన్ బీరువా మొదలగు సామాగ్రి పూర్తిగా ఖాళీ బూడిద అవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య ఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలను పరామర్శించారు.తహసిల్దార్ ఏ వేణుగోపాల్ కు జరిగిన నష్టం గురించి ఫోన్ చేసి వివరించడం జరిగిందని మరిడియ్య తెలిపారు. అయితే తహసిల్దార్ వారు ఆమెకు జరిగిన నష్టానికి సంబంధించి ప్రభుత్వం తరపున రావలసిన రాయితీ లు రప్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.పండగ సెలవులు కారణంగా వృద్ధురాలు మనములు కోడలు అందరూ చుట్టాలు ఇంటికి వెళ్లడం వల్ల ఎవరికి ప్రాణష్టం జరగలేదు.






**కురుపాం / పార్వతీపురం గ్రామీణ%శీ%, పెన్ పవర్, జనవరి20:** ఎం.ఆర్ నగరం,చినబొండపల్లి గ్రామాలను వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సోమవారం సందర్శించి హెల్త్%డ%వెల్నెస్ కేంద్రాలు, లెప్రసీ సర్వే తనిఖీ చేశారు. కుష్టువ్యాధి లక్షణాలు గుర్తించడం కోసం సర్వే చేపడుతున్న తీరు,ఏమేరకు పూర్తి చేసారు వివరాలు పరిశీలించారు. అనుమానిత లక్షణాలతో ఎవరినైనా గుర్తించారా అని ఆరా తీసి సర్వే పూర్తి చేసిన ఇంటికి మార్కింగ్ విధానాన్ని గమనించారు.ప్రతీ ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు అందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలన్నారు. లక్షణాలను త్వరగా గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని సూచించారు. కుష్టువ్యాధిని గుర్తించే లక్షణాల కర పత్రికలను ప్రజలకు అందజేసి అవగాహన కల్పించాలన్నారు. అక్కడ స్థానికులతో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఓపి రికార్డులు,మందులు తనిఖీ చేశారు. ప్రతీ రోజూ ఎంత మందికి ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నారు,అందిస్తున్న చికిత్సా వివరాలు పరిశీలించారు.మందుల లభ్యత, కాలపరిమితి పరిశీలించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రజలు వైద్య అవసరాల నిమిత్తం ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్తిబాబు,జయలక్ష్మి,వైద్య సిబ్బంది పద్మావతి, కమలకుమారి,నందిని,పోలమ్మ, ఆశ కార్యకర్తలు,సిహెచ్డబ్ల్యూ లు ఉన్నారు.

# గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి.

- మండల పశువైద్యాధికారి రాజేష్.




**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 20:** ప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను అన్నీ గ్రామాల్లో పాడిరైతులంతా సద్వినియోగ పర్చుకోవాలని మండల పశు వైద్యాధికారి కె. రాజేష్ అన్నారు. మండల పరిధిలో నున్న రావణపల్లి, నల్లగొండ గ్రామాల్లో సోమవారం ఈ ఉచిత పశు వైద్య శిబిరాలను స్థానిక సర్పంచ్ జంపా రాజ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 272 గొర్రెలు,184 పెద్ద పశువులు,83 పెయ్యలు, మేకలు, నట్టల నివారణ పై వాటిని తనిఖీ చేసి వైద్యపరీక్షలు అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం సీజనల్ గా ప్రబలే పశు వ్యాధుల పట్ల ఈ ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని వీటిని అన్నీ పంచాయితీల్లో పాడి రైతులు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రాజేశ్ కోరారు. ఈ నెల 20 నుండీ 30 వరకు మండలంలోని అన్నీ గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్, ప్రసన్న కుమార్, వెటనరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏహెచ్ ఏ శివకుమార్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణ పనులు వేగవంతం చేయ్యండి...!

- ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీవో ప్రసాద్ అదేశాలు.



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 20:** నీటి నిల్వల ద్వారా రానున్న వేసవికి తాగునీటి ఇబ్బంది తొలగించే క్రమంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్ లు ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిధిలో ఉన్న విఆర్పి లు, పీల్డ్ అసిస్టెంట్లు, ఏపిఓ, లతో ఎంపీడీవో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం మండల పరిదిలో గ్రామాల వారీగా జరిపే వ్యవసాయ భూముల అభివృద్ధి, ఇతర గట్ల నిర్మాణం, ట్రెంచ్ ల తవ్వకాలపై ఎంపీడీవో సమీక్షించారు. ప్రతి ఇంటికి నీటి గుంతల నిర్మాణం తో పాటు, రైతుల పొలాల్లో జరిపే సేద్యపు నీటి కుంటలు, కందకాలు నిర్మించే పనులను చర వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జాబ్ కార్డు వేతనధారునికి వంద రోజులు పనులు చూపాలని తెలిపారు. ఎవరైనా ఈ ఉపాధి పనుల నిర్మాణ పనుల పూర్తి చేసే క్రమంలో అశ్రద్ద చేస్తే వారిపై తక్షణ చర్యలు తీసుకోవటం తప్పదని ఎంపీడీవో హెచ్చరించారు. అన్నీ గ్రామాల్లో ఆదేశించిన పనులను తక్షణమే ప్రారంభించాలని ఎంపీడీవో ప్రసాద్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిఓ పి. శ్రీనివాస్, ఇంజీరింగింగ్ అసిస్టెంట్ వీర్రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రసాద్ మరియు పిల్డ్ అసిస్టెంట్లు, విఆర్పిలు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం ...మన పరిసరాల పరిశుభ్రత తోనే సాధ్యం...





**కురుపాం , పెన్ పవర్, జనవరి -20,**మన ఆరోగ్యం మన పరిసరాల పరిశుభ్రత తోనే సాధ్యమని ఎంపిడివో ఉమామహేశ్వరి, ఆర్ . డబ్ల్యు .ఎస్. శాఖ డి.ఈ. నాగేశ్వరరావు అన్నారు.

మన ఇల్లు పరిసర ప్రాంతాలు మన వీధులను ఉంచుకోవలసిన బాధ్యత మనదేనని అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల గాంధీనగర్ వీధిలో ప్రజలకు పరిసరాలు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ చుట్టూ చెత్తా చెదారం పోయడం వలన ప్రజలు అనేక రోగాలు బారిన పడే అవకాశం ఉందని కావున వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. అనంతరం వాటర్ ట్యాంక్ దగ్గర చెత్త శుభ్రం చేయమని, వీధిలో లీకైనటువంటి పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక పంచాయతీ ఇంచార్జ్ ఈవో జగదీష్ ను ఆదేశించారు.

# బాధితుల సమస్యలను తక్షణమే చట్టపరిధిలో పరిష్కరించాలి





- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి
- సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి,
- చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారుల ను ఆదేశించి
- సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి,సమస్యలను వివరిం చి,
- చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, జనవరి 20 :**విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం, కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్ జ నవరి 20, సోమవారం నాడు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి,వారి సమ స్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికా రులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యా దుదారుల సమస్యలను సంబంధిత అధికారు లకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికా రులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించా రు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భా గంగా జిల్లా ఎస్పీగారు 32 ఫిర్యాదులను స్వీక రించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదా లకు సంబంధించినవి 4,కుటుంబ కలహా లకు సంబంధించినవి 1,మోసాలకు పాల్పడిన ట్లుగా 7,ఇతర అంశాలకు సంబంధించినవి 20 ఫిర్యా దులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారు లు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అం శాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్య లు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారు లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదు లపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు లపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీ సు కార్యాలయానికి నివేదించాలని అధికారు లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం డి.ఎస్పీ ఎం. శ్రీనివాసరావు, డిసిఆర్బి సి.ఐ ఎస్.శంకర రావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి. ఆర్.కే. చౌదరి, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అరిలోవ కేర్ హాస్పిటల్ చారిత్రాత్మక రోబోటిక్ సర్జరీ





- పూర్తి రోబోటిక్ ప్రోక్టోకోలెక్టమీ తో గ్లోబల్ బెంచ్ మార్క్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 20:** విశాఖపట్నం ఆరిలోవ హెల్త్ సిటీ కేర్ హాస్పిటల్స్. ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటిసారిగా పూర్తి రోబోటిక్ ప్రోక్టోకోలెక్టమిని విజయవంతంగా పూర్తి చేయడంతో రోమటిక్ సర్జరీలో అగ్రగామిగా నిలిచింది. 25 ఏళ్ల యువకునికి తీవ్రమైన వ్రనోత్పత్తి పెద్ద ప్రేగు విసర్జన భాగం తీవ్రమైనబాధతో బాధపడుతున్నాడు.

తరచుగా పొత్తికడుపుకు శాస్త్ర చికిత్స చేసే విధానానికి స్వస్తి పలికి సంచలనాత్మక రోబోటిక్ మెలుకువ ద్వారా అసమానమైన ఇన్వాయిస్ సొల్యూషన్ అందించింది. ఐదు గంటల సమయ సస్త్ర చికిత్స సత్ఫలితాలను ఇచ్చిందని శాస్త్ర చికిత్స సంరక్షణలో కొత్త ప్రపంచం ప్రమాణాన్ని నెలకొల్పిందని హాస్పటల్ వర్గాలు తెలియజేశాయి.

డాక్టర్ బిస్వబసు దాసు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్. రోగియొక ప్రయాణం మరియు ప్రక్రియ గురించి మాట్లాడుతూ రోగి దీర్ఘకాలిక మల రక్తస్రావం రక్తహీనత మరియు స్థిరాయిడ్ పై ఆధారపడటం వంటి బలహీనపరచపరిచే పరిస్థితుల్లో మూడు సంవత్సరాలు పోరాడారని, తీర్గకాలిక చికిత్స మరియు రక్తమార్పిడి ఉన్నప్పటికీ అతని లక్షణాలు కొనసాగాయి శస్త్ర చికిత్స జోక్యం అవసరం మేరకు రోబెటిక్ సర్జరీని ప్రభావితం చేస్తూ కేర్ హాస్పిటల్ లో ఉన్న బృందం ఈ ప్రొసీజర్ ని చేయడం, ద్వారా అసాధారణమైన ఘనత రోగి యొక్క అతి తక్కువ రికవరీ సమయం పెద్ద కోతలు లేకుండా మెరుగైన ఫలితాలు సాధించమన్నారు.




ఈసందర్భంగా రోగి మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా బాధాకరమైన పరిస్థితిలో ఉన్నానని ఇది రోజువారి కార్యకలాపాలు కూడా ఇబ్బందికరంగా మారిందని ఈ అనుద్రాతన రోమిటిగ్ సర్జరీ గురించి తెలుసుకున్నప్పుడు నేను ముందుకు వెళ్లడానికి నిశ్చయించుకున్నానని, చికిత్స సమయంలో వైద్యులు నాపై చూపిన శ్రద్ధ నాకు ధైర్యం ఆత్మీయ విశ్వాసాన్నిచ్చిందని, సర్జరీ సమయంలో పెద్ద కోతలు లేకపోవడం త్వరగా కోలుకోవడం ఆశ్చర్యం కలిగించిందని నిష్ణాతులైన వైద్యంలో సమక్షంలో తగిన చికిత్స అందించిన కేర్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలతొ రుణపడి ఉంటానని అన్నారు.

ఇది అసాధారణమైన విజయమని, సంక్షిప్తమైన శాస్త్ర చికిత్స సవాలను ఎదుర్కోవడంలో రోబోటిక్ టెక్నాలజీ యొక్క పరివర్తనను సామర్ధ్యమును ప్రదర్శిస్తుందని వైద్యపరమైన ఆవిష్కరణలో సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి మరియు అత్యుత్తమ రోగి ఫలితాలను అందించడానికి మా నిబద్ధతకు ఇది నిదర్శనం అని, అత్యుత్తమ విజయానికి సజ్జల్లో మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. వైద్యుల అంకితభావం మరియు నైపుణ్యం చారిత్రాత్మక మహిళ రాయిని సాధ్యం చేసిందని శాస్త్ర చికిత్స నైపుణ్యంలో కొత్త బెంచ్ మార్కును నెలకొల్పిందని ఆరిలోవ కేర్ హాస్పిటల్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన తెలియజేశారు.

భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను అభివృద్ధి చేయడంలో కేర్ హాస్పిటల్స్ కీలకపాత్ర పోషిస్తూనే ఉన్నాయని కేర్ హాస్పిటల్ గ్రూపు భారతదేశంలోని ఆరు రాష్ట్రాల్లోని 7 నగరాల్లో 17 ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు నిర్వహిస్తుందని హైదరాబాద్ భువనేశ్వర్ విశాఖపట్నం రాయపూర్ నాగపూర్ నెట్వర్క్ కలిగి ఉందని తెలియజేశారు. ఈ పత్రిక సమావేశంలో డాక్టర్ దుర్గాభవాని.డాక్టర్ సందీప్ సాహూ.తదితరులు పాల్గొన్నారు

# సామాజిక భవనాన్ని నిర్మించండి

విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్కూటర్ మరియు స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 20** దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన 35 వార్డు గాజుల వీధి. విశాఖ ఓల్డ్ మోటార్స్ పార్ట్స్ స్కూటర్ మరియు స్క్రాప్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్. త్వరలో జరిగే నూతన కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని యూనియన్ సమావేశాలకు కొరకు సామాజిక కార్యక్రమాల కొరకు సామాజిక భవనాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా ఆయనను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యూనియన్ కార్యాలయ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెహమాన్ యూనియన్ కార్యదర్శి సలాం అబ్దుల్ సలాం కార్యవర్గ సభ్యులు యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణంలో భద్రత నియమాలు అనుసరించాలి

### రహదారి నియమ నిబంధనలు, హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పక పాటించాలి.

### డిటిఓ లీలా ప్రసాద్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 20:**రోడ్డు మీద ప్రయాణ సమయంలో వాహనదారులు అన్ని భద్రత నియమాలు అనుసరించాలని, జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా రవాణాధికారి లీలా ప్రసాద్ అన్నారు. రహదారి భద్రతా మాసత్సోవాలు భాగంగా సోమవారం ముంచంగిపుట్టు ప్రధాన కేంద్రంలో మోటార్ వాహనాల ఆపరేటార్లతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి టి ఓ మాట్లాడుతూ.. మోటార్ వాహన చట్టం 1988 ప్రకారం అమలు చేయవలసిన నిబంధనలకు సంబందించి రహదారి భద్రత, హెల్మెట్ ధారణ, రహదారి నియమ నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబంధించి, గోల్డెన్ అవర్ గురించి, హిట్ అండ్ రన్ కేసులలో నష్టపరిహారం గురించి అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం తీసుకోవద్దని, మొబైల్ ఫోన్ వాడకూడదని, జీబ్రా క్రాసింగ్ దగ్గర పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వలన్నారు. రోడ్డు దాటే ముందు రెండు వైపులా చూసి నడిచేటట్లు, రోడ్లపై ఆటలు ఆడకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల్లో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 16 నుంచి ఫిబ్రవరి15 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా అనేకమంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్న నేపథ్యంలో వాహనదారులకు ఈ విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, వాహనదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్వీనగర్ నుండి పాలగెడ్డ అంతర్రాష్ట్ర రహదారిని నిర్మించండి

జికె వీధి మండల అఖిలపక్షం నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జనవరి 20:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలానికి చెందిన ఆర్వీనగర్ నుండి పాలగెడ్డ అంతర్రాష్ట్ర రహదారిని నిర్మించండని జికె వీధి మండల అఖిలపక్షం నాయకులు కోరారు.సోమవారం జికె వీధిలో సమావేశమైన అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ గతంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో సీలేరు నుండి జికె వీధి వరకు పాదయాత్ర చేసిన తర్వాత ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడుతూ నెల రోజుల్లో రహదారి నిర్మిస్తామని హామీ ఇచ్చారని,నెలలు,సంవత్సరాలు తరబడిన హామీ మాత్రం అమలు కావడం లేదని,అటవీశాఖ అడ్డంకులతో రహదారి నిర్మాణం జరగడం లేదని,ఈ రహదారి అంతర్రాష్ట రహదారని,ఈ రహదారి మీదుగా తెలంగాణ, ఒడిషా,చత్తీష్ఘర్ రాష్ట్రాలకు వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సీలేరు,దారకొండ,దుప్పులవాడ, గుమ్మిరేవుల,ఎ.దారకొండ,గాలికొండ పంచాయితీల నుండి చింతపల్లి,పాడేరు,నర్సీపట్నం,విశాఖపట్నం వెళ్ళే గర్భిణీ స్త్రీలు కానీ రోగులు కానీ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,ఈ ప్రాంత ప్రజలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే రహదారి నిర్మాణం చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి జికె వీధి మండల కన్వీనర్ కొర్రబలరాం,సోషల్ మీడియా రాష్ట్ర సభ్యుడు రీమెల పాలు, సర్పంచులు కొర్ర సుభద్ర,రామక్రిష్ణ,సిరిబాల బుజ్జిబాబు,వీరేంద్రప్రసాద్,కాకూరి బుజ్జిబాబు,బొబ్బిలి లక్ష్మీ, వీరోజి నాగరాజు,కాంతమ్మ,ఎంపీటీసీలు అంపురంగి బుజ్జిబాబు,రాజేశ్వరీ,నాగమణి,సత్యనారయణ,ఆనందరావు,భీమరాజు,పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,తెదేపా మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, కూటమీ నాయకులు,వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీసు అధికారిగా

జి.భవ్య బాధ్యతలు స్వీకరణ



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 20 :**విజయనగరం జిల్లా బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీసు అధికారిగా జనవరి 20 న జి.భవ్య బాధ్యతలు చేపట్టారు. అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ గార్ని పోలీసు కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛంను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపి, శిక్షణ, కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చెయ్యాలని, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యే క దృష్టి పెట్టాలని డీఎస్పీని ఆదేశించారు.

## గంజాయి కేసులో నిందితుడికి ఐదు సం.లు కఠిన కారాగార శిక్ష

రూ.25 వేలు జరిమానా విధించిన 10వ అదనపు జిల్లా కోర్టు



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 20 :** గంజాయి కేసులో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.25 వేలు జరిమానా విధించిన అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 జూన్ 28న నమోదైన గంజాయి కేసులో నిందితుడైన బొంది రమేష్‌కు సంబంధించి 10వ అదనపు జిల్లా కోర్టు, అనకాపల్లి తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తెలిపారు. కేసు వివరాలు ముద్దాయి బొంది రమేష్ జూన్ 28న ఉదయం 10 గంటల ప్రాంతంలో అనకాపల్లి టౌన్ పీఎస్ పరిధిలో శారదా నగర్ బ్రిడ్జి దగ్గర శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి గుడి వద్ద ఒక ప్లాస్టిక్ సంచి పట్టుకొని కనిపించాడు. పోలీసులను చూసి నిందితుడు పారిపోవడంతో అనుమానంతో వెంటనే ఎస్సై మరియు సిబ్బంది అతడిని పట్టుకున్నారు. సదరు నిందితుడిని ప్రశ్నించినప్పుడు అతని వద్ద ఉన్న సంచిలో 2 కేజీల గంజాయి ఉందని అంగీకరించాడు. పోలీసులు గంజాయి అమ్మడం, కొనడం, లేదా తన ఆధీనంలో ఉంచుకోవడం నేరమని తెలియజేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం అభియోగ పత్రాన్ని న్యాయస్థానానికి సమర్పించారు. ఈ కేసు అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు నందు వాద, ప్రతివాదనలు కొనసాగగా, న్యాయమూర్తి నందనవనం శ్రీ విద్య నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు.

జిల్లా ఎస్పీ అభినందనలు:

ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన అప్పటి అనకాపల్లి టౌన్ ఎస్సై ఎల్.రామకృష్ణ, వాదనలు సమర్థంగా వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.హెచ్. వీర కృష్ణ, అనకాపల్లి టౌన్ పి.యస్ సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది మరియు కోర్టు నందు సాక్షులను సకాలంలో హాజరు పరిచిన వారిని జిల్లా ఎస్పీ శతుహిన్ సిన్హా ఐపీఎస్ అభినందించారు.

# విశాఖ ఉక్కు కర్మాగారంపై వైసిపి చేస్తున్న ప్రచారంపై పల్లా అల్టిమేటం





- ఎన్నికల సమయంలో మేమిచ్చిన హామీని నెరవేర్చాం
- వెంటిలేటర్ మీద ఉన్న ప్లాంట్‌కు రూ.11,440 కోట్లతో జీవం పోశాం.
- గత ఐదేళ్లలో ప్లాంట్‌ను ఎలా అమ్మాలి? వాటాలు ఎలా పంచుకోవాలి? అనే ఆలోచనలు గత పాలకులు నిమగ్నమయ్యారు
- నేడు వైసీపీ నేతలు ప్లాంట్ గురించి ప్రవచనాలు చెప్పడం హాస్యాస్పదం
- పూర్తి స్థాయి కెపాసిటీతో రెండేళ్ల పాటు ప్లాంట్‌ను నడిపితే సెయిల్‌లో విలీనం
- ప్లాంట్ యాజమాన్యం, కార్మికులు సమన్వయంతో లాభాల భాటలో ప్లాంట్‌ను నడపించాలి

**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 20:**వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానాలకు బలై వెంటిలేటర్ దశకు చేరుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్లతో జీవం పోసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు, రాష్ట్ర బీజేపీ నేతలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ.....

"కేంద్రం 11,440కోట్ల ఆర్థికసాయాన్ని అందించిన నేపథ్యంలో కీలకపాత్ర పోషించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు... విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర ప్రజలకు సెంటిమెంట్ వంటిది...దీన్ని గౌరవించి సహకారం అందించిన కేంద్ర ఉక్కు పరిశ్రమలశాఖ మంత్రి కుమార్ స్వామి, సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, నిర్మలా సీతారామన్, పురందేశ్వరీలు తమ సహాయ సహకారాలు అందించారు.ఉత్తరాంధ్రకు చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు. విశాఖ ఎంపీ శ్రీ భరత్ అందరినీ సమన్వయం చేస్తూ, విశాఖ ఉక్కును కాపాడేందుకు శ్రమించారు. కూటమి ప్రభుత్వం సమిష్టి కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యమైంది. కొనఊపిరితో ఉన్న విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు, నిర్వాసితుల మనోభావాలు, కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని అందరం సమిష్టి కృషితో విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. కేంద్రానికి మరోసారి కృతజ్ఞతలు. 1998లో ప్లాంట్ ను బీఏఎఫ్ఆర్‌కి రిఫర్ చేసిన సమయంలో ప్లాంట్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితులు ఉన్నాయి. ప్లాంటులోని అన్ని శాఖలను సమన్వయం చేయడం, ఆర్థిక పరిస్థితులను అధిగమించడం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయీ ని ఒప్పించి, ఈక్విటీ షేర్ క్రింద కన్వర్ట్ చేసి రూ.1,333కోట్లు తీసుకొచ్చారు. ఆ సమయంలో యాజమాన్యం, కార్మికుల సమిష్టి కృషితో ప్లాంటును లాభాల బాటలో నడిపించుకునేందుకు మార్గం ఏర్పడింది. రిజర్వ్ క్యాపిటల్ కూడా సుమారు రూ.10వేల కోట్లకు వెళ్లిపోయింది.. ఆ సమయంలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.3 మిలియన్ టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నులకు పెంచేందుకు లోన్లు తీసుకొచ్చి పనులు చేశారు. ఆ సమయంలో వచ్చిన కొన్ని విపత్తులు, నిర్వహణ లోపాలు, కార్మికులు, యాజమాన్యానికి మధ్య సమన్వయ లోపంతో మరోసారి విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లోకి వెళ్లిపోయింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసమయానికి ప్లాంట్ రన్నింగ్ కెపాసిటీ 25శాతం మాత్రమే ఉంది. 25శాతం కెపాసిటీకి తగ్గిపోవడం వల్ల ప్లాంటు నిర్వహణ విషయంలో ఆర్థికభారం అధికమైంది. నష్టాల బాటలోకి వెళ్లిపోయింది. ఇలాంటి పరిస్థితిలో సుమారు రూ.1650కోట్లతో దానిని 75శాతం కెపాసిటీకి పెంచి, వెంటిలేటర్ పరిస్థితిలో నుండి లాభాల బాటలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం కృషి చేసింది. ప్లాంటు కెపాసిటీ మొత్తాన్ని వినియోగించుకుంటేనే ప్లాంటు లాభాల బాటలో వెళుతుందని కేంద్రం గుర్తించి సహకరిస్తోంది. విశాఖ స్టీల్ పై కేంద్రానికి నమ్మకం వచ్చింది, విశాఖ ప్రజల సెంటిమెంట్ ను గౌరవించారు, గుర్తించారు, నాయకులు, కార్మికుల పోరాటాలు, నిర్వాసితుల ఆలోచనలకు అనుగుణంగా కేంద్రం రూ.11,440కోట్లను విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఇచ్చింది. ఈ ప్యాకేజీని కేంద్రం ప్రకటించే ముందు ముఖ్యమంత్రి, నాయకులు ప్లాంటు పూర్తి సామర్థ్యంతో రెండు సంవత్సరాలు పనిచేస్తే దీన్ని సెయిల్ లో విలీనం చేయడానికి అవకాశం ఉందని అన్నారు. మా బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాం... ఇకపై యాజమాన్యం, కార్మికులు ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నిర్వహించే బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి. విశాఖ ఉక్కుకు వచ్చిన డబ్బులు ప్రజా ధనం...భవిష్యత్తు తరాలకు ఉద్యోగావకాశాలు పెంచాలనే ఉద్దేశంతో విశాఖ స్టీల్ ప్లాంటుకు కేంద్రం సహకరిస్తోంది. ప్లాంటును పరిరక్షించే బాధ్యతను మేము తీసుకుంటాం.... బాబు ఉంటేనే ప్లాంటు ఉంటుంది.....ఈ విషయాన్ని ప్రజలు గమనించాలి. కార్మికులు, యాజమాన్యం సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. 0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ ఉన్న ప్లాంటుకే రూ.15వేల కోట్లు ఇచ్చారని కొందరు విమర్శిస్తున్నారు. ప్లాంటు రేటెడ్ కెపాసిటీకి అనుగుణంగా ప్లాంటును నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయి. విశాఖ స్టీల్ ప్లాంటును కొనఊపిరితో ఉన్న పరిస్థితి నుండి రూ.11,440కోట్లతో బ్రతికించడం జరిగింది. గాజువాకలో ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నిర్వహించిన మీటింగులో నేను, భరత్ విమానాశ్రయం నుండి చంద్రబాబును తీసుకొచ్చే సందర్భంలో విశాఖ స్టీల్ ప్లాంటు కార్మికులకు ఏం సమాధానం చెప్పాలని అడిగిన సందర్భంలో మేము విశాఖ ఉక్కును కాపాడాల్సిన అవసరం ఉందని చంద్రబాబుకు బలంగా చెప్పాము. విశాఖ ఉక్కు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. మేం కూడా ఎన్నికల ప్రచారాల్లో ప్రకటించాం. ఎన్నికల ముందు విశాఖ ఉక్కు కార్మికులకు మేం హామీ ఇచ్చాం....అదేవిధంగా నేడు మేం ఇచ్చిన హామీలకు అనుగుణంగా విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో విశాఖ ఉక్కుకు అన్ని విధాలా అండగా నిలబడ్డాను. హుద్ హుద్ సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కు కరెంటు సరఫరా ఆగిపోతే ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి త్వరితగతిన కరెంటును త్వరగా పునరుద్ధరించి అండగా నిలబడి, ప్లాంటుకు నష్టాలు రాకుండా కాపాడాం. కొంత మంది ఉద్యమాలు చేస్తున్నారు....కానీ వాళ్లు ఉద్యమాల మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. ఉద్యమాలు ప్రజలను చైతన్యవంతం చేసేలా ఉండాలి...కానీ వాళ్లు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యమాలను వాడుకుంటున్నారు. విశాఖ ప్లాంటు మొత్తాన్ని సమూలంగా నాశనం చేసి రాజధాని కట్టాలని చూసిన వాళ్లు నేడు విశాఖ స్టీల్ ప్లాంటు గురించి నీతిసూక్తులు మాట్లాడుతున్నారు. గత సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం గత ప్రభుత్వం తాలూకు ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాజీనామా చేసేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంటు స్థానంలో రాజధాని కట్టాలని జగన్ రెడ్డి అన్న సందర్భంలో ఎల్వీ సుబ్రహ్మణ్యం రాజీనామా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన 7వేల ఎకరాలు అమ్మేద్దామని, గంగవరం పోర్టు అమ్మేద్దామని ప్రయత్నాలు చేయలేదా? ప్రజల మనోభావాలతో వైసీపీ నేతలు ఆటలాడవద్దని హెచ్చరిస్తున్నాను....విశాఖ స్టీల్ ప్లాంటుకు భూములు ఇచ్చిన 8వేల మంది నిర్వాసితులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. నేడు విశాఖ ఉక్కు ఉద్యమం నడుస్తుందంటే దానికి కారణం నిర్వాసితులే....నిర్వాసితుల మనోభావాలతో ఆటలాడవద్దని కోరుతున్నాను. ఉద్యమాలు చేసేవాళ్లు ప్లాంటు ఫుల్ కెపాసిటీతో నడిచేలా సహకరించాలని కూడా కోరుతున్నాను. విశాఖ స్టీల్ ప్లాంటు రవాణాకు అనుకూలంగా ఉన్న ప్రాంతంలో నెలకొల్పారు....దీన్ని పాడుచేయాలని చూడొద్దు. విశాఖ స్టీలు ప్లాంటుకు సొంత గనులు వచ్చేందుకు కృషి చేస్తాం, ఇంకా అవసరమైన ఆర్థికసాయం కోసం ప్రయత్నిస్తాం. విశాఖ స్టీల్ ప్లాంటుకు అవసరమైన ప్రతి అవసరాన్ని తీర్చడానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్డీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విశాఖ స్టీల్ ప్లాంటును పూర్తిస్థాయిలో వినియోగించి ఫుల్ కెపాసిటీతో నడిపించడంతో కార్మికులు, యాజమాన్యం సమిష్టిగా కృషి చేయాలి. మేం అన్ని విధాలా అండగా ఉంటాం. విశాఖ ప్లాంటుకు అవసరమైన, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మాంగనీస్ మైన్ ను వైసీపీ ప్రభుత్వం ఎందుకు రెన్యూవల్ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. చీపురుపల్లి, సరిపల్లిలో ఉన్న శాండ్ మైన్ ను ఎందుకు అప్రూవల్ చేయలేదో వైసీపీ నేతలు చెప్పాలి. క్వార్ట్ మైన్ ను ఎందుకు రెన్యూవల్ చేయలేదు? 50సంవత్సరాలు ఒప్పందం చేసుకున్న మైన్స్ ను వైసీపీ ప్రభుత్వం ఎందుకు అప్రూవ్ చేయలేదు? విశాఖ స్టీల్ ప్లాంటు అమ్మేద్దాం, వాటాలు కొట్టేద్దాం అని వైసీపీ నేతలు కుట్రపూరితంగా గత ఐదేళ్లు వ్యవహరించారు. వైసీపీ నేతలే బహిరంగా చెప్పారు....విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మా నాయకుడు మాట్లాడొద్దనే విషయాన్ని మాతో చెప్పారు. యువనేత నారా లోకేష్ పాదయాత్ర చేసిన సందర్భంలో విశాఖ స్టీల్ ప్లాంట్ లో రాత్రిపూట బస చేసిన సందర్భంలో మా ఉత్తరాంధ్ర నేతలందరితో చర్చించి, స్టీల్ ప్లాంటు కార్మికులు, నాయకులతో చర్చించి విశాఖ ఉక్కు పరిరక్షణకు ఆ సమయంలో హామీ ఇచ్చారు. నేడు చేసి చూపించారు. విశాఖ ఉక్కు పరిరక్షణే నా ఆశయం....ఆ ఆశయం మేరకే ముందుకు వెళుతున్నాను. విశాఖ ఉక్కు కోసం టీడీపీలో రెండు తరాలు కృషి చేశాయి...చేస్తున్నాయి... విశాఖ ఉక్కు కోసం నేను, గంటా శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర టీడీపీ నేతలంతా చిత్తశుద్ధితో గత ఐదేళ్లలో పోరాటాలు చేశాం. అధికారంలోకి వచ్చాక సమిష్టి కృషితో విశాఖ ఉక్కును పరిరక్షించాం. విశాఖ ఉక్కు విషయంలో వైసీపీ నేతలు పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి....ప్రజలు నవ్వుతున్నారని గ్రహించాలి" అన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలి





**మాదకద్రవ్యాల నివారణలో భాగస్వామ్యం కండి**

**ఆదివాసీలు అమాయకత్వాన్ని వీడి అభివృద్ధికి నాంది పలకండి**

**ఏఎస్పి నవజ్యోతి మిశ్రా,సీఐ వరప్రసాద్**

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్ జనవరి 20:**మాదకద్రవ్యాల నివారణలో ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు భాగస్వామ్యం కావాలని చింతపల్లి అదనపు ఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు.సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్,సబ్ ఇన్స్పెక్టర్ అప్పల సూరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నూతన బాధ్యతలు చేపట్టి మొట్టమొదట జికెవిధి విచ్చేసిన ఏఎస్పీకి పోలీసులు ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన ప్రజా ప్రతినిధులతో మీడియాతో మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు ఖండించాలన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కల్పించి గంజాయి వంటి పంటలకు రవాణాకు ప్రజలు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. మారుమూల ప్రాంతాలలో ఆదివాసీలు సమాజం పట్ల అవగాహన కలిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందే విధంగా సంక్షేమ పథకాలు అందకపోతే ప్రశ్నించే విధంగా తయారు కావాలన్నారు.అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అపరాల పంటలను పండిస్తున్న రైతులను దళారీ వ్యవస్థ ద్వారా వ్యాపారులు మోసగించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాని, నక్సలిజం మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.పోలీస్ వ్యవస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అందిస్తున్న వివిధ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలలో ఎటువంటి సమస్యలున్న నేరుగా తమకు సంప్రదించాలన్నారు.సైబర్ ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తమ వ్యక్తిగత వివరాలను అనుచిత వ్యక్తులకు తెలపరాదని సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ సూచించారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా చట్ట వ్యతిరేక కార్యకలాపాలను వ్యతిరేకించాలన్నారు.మండల స్థాయిలో అధికారులు విధులను సక్రమంగా నిర్వహించకపోయినా మారుమూల పాఠశాలలలో ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు చేరకపోయిన తమను సంప్రదించాలన్నారు. విద్యతోనే అన్ని సాధ్యపడుతుందని విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యం ఉండరాదని బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండేలా తల్లితండ్రులు చొరవ తీసుకోవాలన్నారు.అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ తమ విధి నిర్వహణను పూర్తి చేస్తామన్నారు. అమాయకత్వాన్ని వీడి తమ హక్కులకై ప్రశ్నించే వారిగా తయారు కావాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు పాత్రికేయుల సమన్వయంతో మాదకద్రవ్యాల నివారణ మండాలంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన ఇందు భోజనాన్ని స్వీకరించారు.సర్పంచులు కొర్ర సుభద్ర, కుందేరి రామకృష్ణ, బొబ్బిలి లక్ష్మీ,కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, బుజ్జిబాబు, వనపల రాజేష్,సిరిబల బుజ్జిబాబు,ఎంపీటీసీలు అంపురంగి బుజ్జిబాబు,పసుపులేటి నాగమణి,రాజులమ్మ, ఈశ్వరమ్మ,రాజేశ్వరి, కూటమి నాయకులు తెదేపా మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, జిల్లా నాయకులు ముక్కలు మహేష్ ,సీనియర్ నాయకులు కొర్ర బలరాం, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, ముర్ల వెంకటరమణ, ఆదివాసి పార్టీ అధ్యక్షులు మొట్టడం రాజుబాబు,తెదేపా సీనియర్ నాయకులు మామిడి బాలయ్య, మొట్టడం రామకృష్ణ, పిసా కమిటీ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, విష్ణుమూర్తి, ఉప సర్పంచ్ రాంబాబు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి గైర్హాజర్ మండల స్థాయి అధికారులు






- ముగ్గురు శిశువులు మృతి పై ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ ను ప్రశ్నించిన ఎమ్మెల్యే
- క్రింది స్థాయి ఉద్యోగులను పంపి మండల స్థాయి ఉన్నతాధికారులు గైర్హాజర్
- సాధారణ సర్వసభ సమావేశం తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు.
- ప్రజా సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి. పద్ధతి మార్చుకోవాలని హితవు
- పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 20:**మూడు నెలలకు ఒకసారి జరిగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరుకాకుండా ఎగనామం పెడితే ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు ఎవరికి చెప్పాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కోరబు అనూష దేవి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యుత్ శాఖ పై జరిగిన చర్చలో ఈపిడిసిఎల్.ఏ.ఈ . ఈ.మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. ఎస్సీ ఎస్టి వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందజేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనర్హులైన ఎస్సీ ఎస్టీ వినియోగదారుల నుంచి విద్యుత్ బిల్లును వసూలు చేయడం జరుగుతుందన్నారు. లోతుగడ్డ సర్పంచ్ చింతర్లసునీల్ మాట్లాడుతూ గొచ్చేపల్లి గ్రామంలో చిట్టిబాబు అనే వ్యక్తి విద్యుత్ అగాధానికి గురై మృతి చెందాడని ఈపిడిసిఎల్ నుంచి పరిహారం చెల్లించాలన్నారు దీనికి ఏఈ . ఈస్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపించామని పరిహారం అందుతుందని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంపై జరిగిన చర్చలు జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ గోకులాలు నిర్మాణాలపై ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు ఏపీవో రాజు గోకులాల యూనిట్ల వారీగా నగదు వివరాలను సభ్యులకు వివరించారు. ఎస్ఎంఐ చర్చలోఎంపీపీ అనూష దేవి ,ఏ .శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు మాట్లాడుతూ చెక్ డ్యాములు మారమత్తులకు గురి కావడం వల్ల సాగునీరు అందడం లేదన్నారు. దీనికి ఏ ఈ లోకేష్ కుమార్ సమాధానం ఇస్తూ చెక్ డాములు చెరువుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. తొలివిడతగా తాజంగి జలాశయం చౌడుపల్లి చెరువు సిరిపురం చెక్ డాములు మరమ్మతులకు నిధులు మంజూరూ అయ్యాయి అన్నారు. పనులు వెంటనే ప్రారంభిస్తామన్నారు. పులి గొందిచెక్ డ్యామ్ నిర్మాణానికి 1.2 కోట్ల నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అలాగే ప్రతి పంచాయతీలో ఐదు చొప్పున చెక్ డాములు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ చర్చలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ప్రభావతి మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. నలుగురు పీడియాటిక్స్ పోస్టులకు కేవలం ఒకరు మాత్రమే ఉన్నారన్నారు అందుబాటులోనున్న వైద్యులతో మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు. శిశువులకు పసర మందులు వంటివి పట్టడం వల్ల చికిత్స చేయడం కష్టతరం అవుతుందని ఆమె వివరించారు. అలాగే రవాణా సంస్థ పై జరిగిన చర్చిలో తాజ్జంగి ఆర్టీసీ బస్సును పునరుద్ధించాలని ఎంపిపి తెలిపారు. నర్సీపట్నం చింతపల్లి టూ స్టాప్ పర్సన్ ప్రతిచోట నిలిపివేస్తూ పాసింజర్ సర్వీస్ మాదిరిగా నడుపుతూ అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి, దార లక్ష్మి, పద్మ అన్నారు దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందించి టూ స్టాప్ ని కేవలం నిర్దేశించిన రెండు చోట్ల మాత్రమే ఆపాలన్నారు .అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో 50 శాతం మంది అధికారులు హాజరు కాలేదు అన్నారు. అధికారులు సభకు హాజరు%ష్ట్ర% కాకుంటే సమస్యను ఎవరితో చెప్పుకోవాలని హాజరుకాని అధికారులపై కలెక్టర్ కి ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసును ఆదేశించారు. వచ్చే సమావేశానికి అధికారులందరూ పూర్తిస్థాయిలో హాజరుకావాలని ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, మండల విస్తరణ అధికారి ఎన్టీ రామారావు, వివిధ మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు హాజరయ్యారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 37 ఫిర్యాదులు





**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 20 :** జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 37 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. అనకాపల్లి, జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 37 ఫిర్యాదుల్లో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బీ డీఎస్పీ బి.అప్పారావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

# గతంలో కంటే ఎక్కువుగా అర్జీదారులు హాజర య్యారు







**వి.ఏం.ఆర్.డి.ఎ.ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీక రించిన వి.ఏం.ఆర్.డి.ఎ.ఛైర్పర్సన్ మరియు మెట్రోపా లిటన్ కమీషనర్ ,**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 20 :**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు,ఆలోచనలకు అనుగుణంగా వి. ఏం.ఆర్.డి.ఎ.లో ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ – ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఇప్పటివర కు వచ్చిన ఆర్జీలపై విభాగాల వారీగా ఛైర్పర్సన్ ఏం.వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ కె.స్. విశ్వనాథన్, ఐ.ఏ.ఎస్ సమీక్షిం చారు.ప్ర జాదర్బార్ కి వచ్చిన అర్జీలు ఎంతవర కు పరి ష్కారించబడ్డాయో తెలుసుకున్నారు. తదుపరి వి ఎం ఆర్ డి ఏ ఛైర్పర్సన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ సమస్యలు సాధ్యమైనంత వరకు పరిష్కరయోగంగా ఉండాలని అ ప్పుడే సంస్థపై ఉన్న నమ్మకం మరింతగా పెరుగుతుందని, అదే విధముగా నిర్దిష్ట కాలపరిమితి లోపు పిటిషనర్ కు సమాధానం ఇచ్చేవిధంగా ఉద్యోగులు బాధ్య త వహించాలని అన్నారు. మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఐ.ఎ.స్ మాట్లా డుతూ ఆర్జీదారు పలుమార్లు సంస్థ చు ట్టూ తిరగకుండా సమస్యకు పరిష్కారం చూపించా లని ఆదేశించారు. అనవసర కాలయాపన చేయకుండా సత్వర పరిష్కార మార్గం చూడాల న్నారు.ప్రజా దర్బార్ కి వచ్చిన అర్జీల పరిష్క రించటంలో ఎట్టి పరిస్థితిల్లో అలసత్వం వహిం చవద్దని సూచించారు. సోమ వారం జనవరి 20 నిర్వహించిన ప్రజా దర్బార్ కి విశేష స్పందన లభించింది. గతం లో కంటే ఎక్కువుగా అర్జీదా రులు హాజరయ్యారు.సుమారు 21 మంది తమ యొక్క ఆర్జీలను సమర్పించారు. వాటిలో ఇంజినీరింగ్ -1, ప్లానింగ్ -12, రెవెన్యూ -6, ఎస్టే ట్ - 2 మిగిలినవి ఇతర విభా గాలకు చెందినవి ఉన్నాయి. వీటిని పరిశీలించి ఆయా విభాగ అధికారులతో మాట్లాడి వెంటనే ఆయా సమస్య ని పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ కి వి.ఎం.ఆర్.డి.ఏ జాయింట్ కమి షనర్ కె రమేష్, కార్యదర్శి మురలీకృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ముఖ్య ప్రణాళికాధికారి శిల్ప, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డివిజనల్ అటవీ అధికారి శివాని, ల్యాండ్ ఆక్విషేషన్ అధికారి వేణుగోపాల్, పరిపాలనాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. సమస్యలు ఉంటే ప్రతీ సోమవా రం నిర్వహించే ప్రజా దర్బార్ కి వచ్చి వారి అర్జీ లు సమర్పించాలి అని ఛైర్పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కోరారు.తాను స్వయంగా పాల్గొని అర్జీలు స్వీకరిస్తానని చెప్పారు.

# వైభవోపేతంగా ఇరమానుజ నూత్తన్దాది కార్యక్రమం





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 20 :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, సింహగిరిపై ఈ రోజు ఆలయంలో ఉన్న హంస మూలకి స్వామి దేవేరులు మరియు ఆళ్వార్లు తో సహా వేయించేసారు. అక్కడ విశేష ఆరాధనలు అర్చకులు స్వామికి సమర్పించారు. అటు తరువాత శ్రీమాన్ స్థానాచార్యుల వారు మరియు ఆలయ దివ్య ప్రబంద అధ్యాపకులు అందరూ కలిసి వైభవోపేతంగా గా" ఇరమానుజ నూత్తన్దాది" ప్రబంధాన్ని స్వామి కనులకి పండుగ గా , చక్క గా గానం చేశారు. అటు తర్వాత అర్చకులు విశేష ఆరగింపులు సమర్పించి , అర్చకులు , అధ్యాపకులు అందరూ కలిసి స్వామికి మంగళాశాసనం గావించారు ఆ సమయం లో నే నుట్టందాది చాత్తు ని కూడా పూర్తి చేశారు. అటు తర్వాత కూరత్తాల్వాన్ తిరునక్షత్ర సందర్భం గా విశేష సేవకాలం , మరియు తనియెన్ విన్నపం స్థానాచార్యుల వారి పర్యవేక్షణలో అధ్యాపకులు విన్నవించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివా సాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

# కానిస్టేబులు ఉద్యోగాల నియామక ప్రక్రియ







**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 20 :**స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియా మకాలకు ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధిం చిన అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 20న తెలిపారు.జనవరి 20న నిర్వహించిన 14వ రోజు పి.ఎం.టి. మరి యు పి.ఈ.టి. పరీక్షలకు 651 పురుష అభ్యర్థు లు హాజరయ్యారని, వారిలో 446మంది అభ్య ర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించార న్నారు. ఇప్పటి వరకు 3,297మంది పురుష అభ్యర్థులు, 479 మంది మహిళా అభ్యర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియు పి.ఈ. టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయ న్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు స్వ యంగా పర్యవేక్షించారు.అభ్యర్థులకు ముందు గా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్య ర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధా రించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికె ట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బ యోమెట్రిక్ తీసుకొని,పి.ఎం.టి.పరీక్షలకు అను మతించామన్నారు.ఆధునిక సాంకేతిక నైపు ణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగిం చి, అభ్యర్థుల ఎత్తు,ఛాతీ కొలతలను నిర్ధారిం చి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరా వు, డిఎస్పీలు ఎం.వీరకుమార్, యూనివర్స్, పి.వి.రమణమూర్తి, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీని వాసరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరా వు, పలువురు సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యా లయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజా వుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.

# భూమి చదును పనులను ప్రారంభించిన సర్పంచ్ బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న భూమి చదును పనులను దేవరపల్లి పంచాయతీ సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పేసా సెక్రటరీ రామలింగం గ్రామస్తులు, ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న శ్రీ దత్తేశ్వరానంద భారతిస్వామివారు





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 20 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారిని శ్రీ లలితా పీఠం విశాఖపట్నం, కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠం శ్రీ లలితాపీఠం ఉత్తరాధికారి శ్రీ దత్తేశ్వరానంద భారతిస్వామివారు దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వాణ అధికారి ఆనందకుమార్ మరియు ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వామివారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

## భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి..

- క్షీరాభిషేకం చేసిన కార్పొరేటర్ ముమ్మన దేవుడు
- విశాఖ ఉక్కుకు కేంద్ర సహాయంపై కార్పోరేటర్ ముమ్మన హర్షం





**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 20 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మను దేవుడు క్షీరాభిషేకం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించన సందర్భాన బిజెపినేత, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు సుజాతనగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానుల నడుమ మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారానికి తొలి విడతగా ఉద్దీపన ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి నందుకు భారత ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ"11,440 కోట్ల ప్యాకేజీ కేంద్రం ప్రకటించడం పట్ల ఏపీలో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని ముమ్మన అన్నారు. అదే సమయంలో విశాఖ ఉక్కును కాపాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేసిన ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కృషి చేసిన అనకాపల్లి బిజెపి పార్లమెంట్ సభ్యులు ఎంపీ సీఎం రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆంధ్ర రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, ఉత్తరాంధ్ర నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో (చినముషిడివాడ మండలం)బిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్,బీజేవైఎం పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ శ్రీకాంత్,బీజేవైఎం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్,ప్రసాద్,లక్ష్మణ్ కుమార్,వెంకటేష్,పీడీవి ప్రసాద్,రాపర్తి దుర్గాప్రసాద్,కంచిబోయిన వెంకట సంతోష్,కెవిఆర్ లక్ష్మి,కె.మాధవి,సూర్య కుమారి,మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేడుక టీజర్ లాంచింగ్ సినీ నిర్మాత ,ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 20 :**విశాఖ పబ్లిక్ లైబ్రరీలో జరిగిన వేడుక టీజర్ లాంచింగ్ కార్యక్రమం ఎస్వీకే సినీ నిర్మాత, సౌత్ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా టీజర్ లాంచ్ చేశారు,ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వేడుక సిని మాలో నటించిన సినీ నిర్మాతకు, డైరెక్టర్ కు, నటీనటులకు, ఇతర సిబ్బందికి ఈ సందర్భం గా శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ నుంచి అనే క అనేకమంది సినీ ప్రముఖులు , కళాకారు లు వున్నారని అన్నారు. తాను నిర్మాతగా చేసిన చిత్రాలలో అనేకమంది అవకాశం కల్పించానాన ని, వాళ్ళు ఉన్నత స్థానంలో ఉండడం గర్వించ దగ్గ విషయమని ఈ సందర్భంగా తెలిపారు

విశాఖలో సినీ ఇండస్ట్రీకి మంచి అవకాశాలు ఉన్నాయని, కూటమి ప్రభుత్వం సినీ ఇండస్ట్రీకి అనేక సహకారాలు అందిస్తుందని తెలిపారు,. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, అభిమానులు, పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 101 ఫిర్యాదులు






**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,జనవరి 20 :**ప్రతీ సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నం దు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వే దికకు 101 ఫిర్యాదులు రావడం జరిగినది ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం చేయకండి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన నగర పోలీ సు కమీషనర్,అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ల% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డా శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించి నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమ క్షంలోనగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీక రించారు.సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 101 మంది ఫి ర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్య లను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికా రులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదా రులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చ ర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్య లను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదా రులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విష యం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## జలజీవన్ మిషన్ వాటర్ ట్యాంకు, కుళాయిలను ప్రారంభించిన ఎంపీపీ







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జనవరి20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో రింతాడ పంచాయతీ అసరాడ, ఏబులం గ్రామాలలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, జల జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ మరియు కుళాయిలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, కూటమి నాయకులు, వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ బాబురావు







**3 కోట్ల 50 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణానికి కృషి**

**పనస గ్రామంలో సంక్రాంతి సందర్భంగా దుస్సాలువతో సర్పంచ్ కు ఘన సన్మానం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 20**సర్పంచ్ ఎన్నికల్లో పంచాయతీ ప్రజలకు రహదారి నిర్మాణానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ మండి బాబురావును పనస గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండలంలో గల పెదగూడ పంచాయతీ, పనస గ్రామంలో సంక్రాంతి సంబరాల నేపథ్యంలో సర్పంచ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించి గ్రామస్తులందరూ కలిసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడిచిన రహదారి లేని గ్రామంలో తనకు సర్పంచ్ గెలిపిస్తే రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామస్తులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి 3 కోట్ల 50 లక్షలు రూపాయలు నిధులు మంజూరుకు కృషిచేసి పనస నుండి సారథి గ్రామం వరకు, పెదగూడ నుండి పనస వరకు మూడు వైపులా అనుసంధానం చేసే రోడ్డును గ్రాంట్ చేయించి పనులు చేయించనన్నారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తనను సత్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ బాబురావు రహదారి నిర్మాణానికి చొరవ చూపడం పట్ల పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవ సమితి అధ్యక్షులు పూజారి ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి పూజారి సోమేశ్ కుమార్, పెసా కమిటీ ఉపాధ్యక్షులు పూజారి గోవింద్, గ్రామ వార్డు మెంబర్ పూజారి లక్ష్మణరావు గ్రామ పెద్దలు పూజారి జగబందు, పూజారి హరికృష్ణ, పూజారి తిరుపతిరావు, పూజారి పద్మారావు, లెక్చరర్ శెట్టి గణపతి, కూడా లక్ష్మణ, పూజారి గోపాలరావు, శెట్టి సింహాచలం, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభ తీర్మానాలు









**నూతన జిల్లా కమిటి ఎన్నిక ఆఫీస్ బ్రేరస్**

**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 20 :** ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభ తీర్మానాలు చేసింది. పెందుర్తి నియోజకవర్గం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నూతన ఆఫీస్ బ్రేరస్గా జిల్లా అధ్యక్షుడిగా వై. రాంబాబు, జిల్లా కార్యదర్శి కెంగువ అచ్యుత్, సహాయ కార్యదర్శి కొమర సందీప్, కోసధికారిగా పి. శివ, వైస్ ప్రెసిడెంట్ ఉల్లం నాగరాజు, కార్యవర్గ సభ్యులగా ఎన్. మధు రెడ్డి, భగాది రవి, సింహాద్రి, శ్రీను

జిల్లా సమితి సభ్యులు 10 మంది, మొత్తం 19 మంది జిల్లా కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చేసిన తీర్మానాలు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ రద్దుకై పోరాటం, గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టడికై పోరాటం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తికై, మెడికల్ మాఫీయా ఆగడాలకు అడ్డుకట్ట, విదేశీ ఉద్యోగాలు పేరుతో ఆర్థిక మోసాల కట్టడికై, ఆన్లైన్ గేమ్ ఆప్స్ నియంత్రణ కొరకు, అనేక యువజన, ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని నిర్ణయాలు తీసుకున్నారు.

# ముల్లు మెట్టలో ఆటో బోల్తా- పలువురికి గాయాలు











**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ ముల్లుమెట్ట గ్రామంలో ఆటో బోల్తాపడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.జి. మాడుగుల మండలం నుండి చిత్రకొండకు ఆటోలో బంధువుల ఇంటికి వెళుతూ ఉండగా ప్రమాదవశాత్తు ముల్లు మెట్ట టర్నింగ్ వద్ద ఆటో అదుపు తప్పడంతో బోల్తా పడింది.ఆటోలో ప్రయాణిస్తున్న అల్లంగి రుతువాణి(8) అల్లంగి మోహన్ బాబు(5) ఎస్తేరు రాణి(25), కూడా అనుక్(9), కూడా బాలమ్మ(35)లకు గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వారిని 108 వాహనంలో హుటా హుటిన చింతపల్లి ఆసుపత్రికి తరలించారు.

## పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

జడ్పిటిసి బేబీ రత్నం






**గంగవరం, పెన్ పవర్, జనవరి 20:** రైతులు పశు ఆరోగ్యశిబిరాలను సద్వినియోగం చేసుకుని పశువులు రోగాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైతులు లపై ఉందని జడ్పిటిసి బేబీరత్నం అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బ్రిమామిడి పంచాయతీ లో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరమును స్థానిక సర్పంచ్ కుంజం తమ్మన్నదొర, జడ్పిటిసి సభ్యురాలు గొల్లపల్లి బేబీరత్నం సంయుక్తంగా ప్రారంబించారు ఈ సందర్బంగా సర్పంచ్ తమ్మన్నదొర ప్రభుత్వం నుండి వచ్చు ప్రతీ పథకాన్ని ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా ముందడుగు వేయాలని అన్నారు ఈ సందర్బంగా నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక. అప్పన్నబాబు మాట్లాడుతూ శీతకాలం లో లేగ దూడల పోషణ పై రైతులు శ్రద్ధ విహించాలని అలాగే పశుసంవర్ధక శాఖ అమలు చేయుచున్న పథకాలను రైతులకు వివరించారు .ఈ శిభిరంలో23 పశువులకు సాధారణ వ్యాధి చికిత్స చేసి 45 పశువుల కు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, 158 మేకలకు, 126 గొర్రెలు లకు ఎలికపాముల నివారణ మందు పట్టించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ శిబిరం లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ లు అనంతలక్ష్మి, రాజు, పశు సంవర్ధక సహాయకులు, వెంకటేశ్వర్లు,నాగేశ్వరావు, బషీర్ , గౌతమ్, కీర్తన, చినబాబు, క్రాంతి, తరుణ్, నవ్య పాల్గొన్నారు.

## నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 20:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,పశు సంవర్ధక శాఖ ఆదేశాల ప్రకారం ఆలమూరు మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 21వ తేదీ మంగళవారం నుంచి పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆలమూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.ఎల్. అనిత తెలియజేశారు. ఈ పశువైద్య శిబిరాల్లో ఆవులు, గేదెలతో పాటు గొర్రెలు, మేకలు, దూడలకు నట్టల నివారణ మందులు వేయనున్నారు. పశువులకు కృత్రిమ గర్భధారణ,చూడి పరీక్షలు నిర్వహించనున్నారు. కావున పశుపోషకులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. అనిత కోరారు.

## ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ




**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 20:**ఆలమూరు మండలంలోని పినపళ్ళ గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో భాగంగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో కళ్ళ జోళ్ళు అవసరమైన రోగులకు సోమవారం ట్రస్ట్ చైర్మన్, ఆలమూరు సివిల్ కోర్ట్ ఏ జి పి బూసి విద్యా ప్రసన్న ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 52 మంది రోగులకు ఉచితంగా ఈ కళ్లజోళ్ళను అందించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సంగీత సుభాష్, కూటమి నాయకులు వక్కపట్ల లక్ష్మణరావు,వంటిపల్లి సతీష్, ముప్పిరి వెర్రియ్య లతో పాటుగా ఎస్కే అన్సారి, కత్తుల పండు, పి వెంకటేశ్వర్లు,నామాల సుబ్బారావు, జంగం రామారావు తదితరులు హాజరయ్యారు. ట్రస్టు సేవలను పలువురు కొనియాడారు.

## పశు ఆరోగ్య శిబిరంలో 210 పశువులకు వైద్యం



**వై రామవరం, పెన్ పవర్,జనవరి 20** : పశు వైద్య శిబిరాలలో భాగంగా మొదటిరోజు 210 పశువులకు వైద్య సహాయం అందించడం జరిగిందని వైరామవరం పశు వైద్యాధికారి డాక్టర్ యు. వీరేంద్ర తెలిపారు.

చవిటి దిబ్బల పంచాయతీ తోటకూర పాలెం లో 140 ఆవులు, గేదెలకు, 70 మేకలకు ఏలిక పాములు, బద్దె పురుగులు నివారణ మందు వేయడం జరిగిందని తెలిపారు. పశు వులకు టీకాలు, కోళ్లు వ్యాధి బారిన పడకుండా ముందస్తుగా టీకా, నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందని డాక్టర్ వీరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చుల చిన్నములు, పశు సంవర్ధక శాఖ సహాయకులు కె.చైతన్య కుమార్, ఎం వెంకట్రావు, కే సతీష్ కుమార్, పి.పం రెడ్డి పాల్గొన్నారు అని తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం





- జనసేన మండల నాయకుడు మట్ట వెంకటేశ్వరరావు

**సీతానగరం, పెన్ పవర్, జనవరి 20:**జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం సోమవారం నుంచి జనవరి31 వరకు వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని డాక్టర్ ఫణీంద్ర తెలిపారు , సీతానగరం మండలాల్లో పాడి రైతులంతా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు. పాడి పశువులసంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ చూసుకోవాలన్నారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర మాట్లాడుతూ పశువ్యాధి లక్షణాలు,వ్యాధి వల్ల కలిగే నష్టాలురైతులు అవగాహన కలిగిఉండాలన్నారు. వ్యాధి నిరోధకటీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. వ్యాధికి టీకాయే మార్గమని సూచించారు. ఈ శిబిరం ద్వారా సుమారు 72 పశువులకు 262 జీవాలకు చికిత్స చేయగా 48 మంది రైతులు లబ్ధి పొందారాని తెలిపారు,ఈ సందర్భంగా జనసేన మండల నాయకుడు మట్ట వేంకటేశ్వరావు మాట్లాడుతూ పశువులను పెంచిన ప్రతి రైతువర్షాకాలం నేపథ్యంలో పశువులశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధుల బారినపడకుండా ముందస్తు జాగ్రత్తల్లోభాగంగా తప్పనిసరిగా పశు వులన్నింటికీ గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని, అప్పుడే వ్యాధి బారిన పడకుండా ఉంటాయని, లేనిచో వ్యాధి బారిన పడి మృతి చెందే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు పశు పెంపకం దారులు తమ పశువులకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించుకోవాలని కోరారు. కాళ్ల సంచ, నోటిసంచ వ్యాధులకు సోకకుండా ముందస్తుగా ఈ టీకాలు సహాయపడతాయని, వివరాలు గ్రామాల్లోని పశువైద్య సహాయకులు అడిగి తెలుసుకోవాలని కోరారు, మండలంలోని పలు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిపశువులకు టీకాలను వేస్తున్నామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యశాఖ అధికారి మునీంద్ర, వి ఏ వై, సుధాకర్, వెటర్నరీ డాక్టర్ ఎమ్. గీతిక, వెంకటేశులు గ్రామ సర్పంచ్ కాంద్రపు ముత్యాలు , కస్తూర్బాగాంధీ ఆశ్రమం నిర్వాహకులు జి. సుశీల,తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని..





### కుటుంబ సభ్యులతో దర్శించుకున్న హెూంమంత్రి వంగలపూడి అనిత

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 20 :** విశాఖ జిల్లా, సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి హెూం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో హెూంమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం అనితకు పండితులు వేద ఆశీర్వచనం ఇవ్వగా, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ తెలుగు ప్రజలకు అప్పన్నస్వామి వారి అనుగ్రహం ఉండాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు నిధులు కేటాయించడం శుభపరిణామమన్నారు. గత ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ పరిస్థితి అయోమయంగా ఉండేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం బాధ్యతయుతంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఏపీ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేశారన్నారు. గత ప్రభుత్వంలో విజయసాయిరెడ్డి స్టీల్ ప్లాంట్ పేరుతో పాదయాత్ర చేశారని, వైసీపీ పాలనలో ప్లాంట్ కోసం ఆఖరి రోజు కూడా రాజీనామాలు చేశారని విమర్శించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన వేరు, జగన్ ఢిల్లీ పర్యటన వేరన్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్ళిన ప్రతీసారి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఉమ్మిడి విశాఖ జిల్లాలోనే పరిశ్రమలు వస్తున్నాయన్నారు. గతంలో దావోస్ పర్యటన అంటే మంత్రులు చలి అనేవారని, ఇప్పుడు దావోస్ పర్యటనతో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. దిశ చట్టం పేరుతో బూచి చూపించారని, ఇప్పుడు పోలీసులు కేసులు త్వరగా పరిష్కరిస్తున్నారన్నారు. ఖైదీలకు కూడా శిక్షలు త్వరగా పడుతున్నాయన్నారు. ప్రస్తుతం పోలీసులు వినూత్నంగా ఆలోచన చేస్తున్నారని, ప్రజల దగ్గరికే పోలీసులు వెళ్ళి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.





## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోండి

జగ్గంపేట తహసీల్దార్ జేవీఆర్ రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** ప్రజలు తమ సమస్యలు నేరుగా మండలస్థాయి అధికారుల దృష్టికి తెచ్చేందుకు ప్రతీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగ్గంపేట తహసీల్దార్ జేవీఆర్ రమేష్ అన్నారు. దీనిలో భాగంగా సోమవారం జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు రెవెన్యూ సమస్యల నిమిత్తం రెండు అర్జీలు అందినట్లు తహసీల్దార్ రమేష్ తెలిపారు. వీటి పరిష్కారానికి కృషిచేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎవిఎస్ చంద్రశేఖర్, సీడీపీవో ఎం.పూర్ణిమ, ఈవోపీఆర్డీ ఎంఎస్ భాస్కరరావు, ఫైర్ ఆఫీసర్ ఎస్.లక్ష్మణరావు, ఏవో ఆర్.శ్రీరామ్, ఫిషరీస్ డిపార్టుమెంట్ రామకృష్ణ, పంచాయతీరాజ్ పివి నారాయణ, హార్టికల్చర్ లావణ్య, వెలుగు సీసీ ఎ.రామకృష్ణ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏవి రాఘవులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్.అమ్మాజీ, పి.బూసమ్మ పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగ్గంపేట పంచాయతీ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రాజన్ రాజు తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం జగ్గంపేటలోని పూలతోట, గెద్దపేట, గొల్లపేట, రత్నాలపేట, మర్రిమొక్కవీధుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపడుతున్నామన్నారు. ఆ పారిశుధ్యానికి తావు లేకుండా పంచాయతీ సిబ్బందితో నివారణ చర్యలు తీసుకుంటున్నామని కార్యదర్శి రాజన్ రాజు తెలిపారు.

# సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై బహిరంగ ప్రకటనలకు ఫుల్ స్టాప్ పెట్టండి

జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై బహిరంగ ప్రకటనలకు తెలుగుదేశం పార్టీ పెద్దలు ఫుల్ స్టాప్ పెట్టాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. గత కొన్ని రోజుల నుంచి సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై తెలుగుదేశం నాయకులు పలువురు బహిరంగ ప్రకటనలు చేయడం, పలు మీడియా సంస్థల్లో వార్తలు చక్కెర్లు కొట్టడంపై తుమ్మలపల్లి రమేష్ సోమవారం స్పందించారు. డిప్యూటీ సీఎం పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్డీఏ కూటమి ఏర్పడ్డానికి తమ అధినేత పవన్ కల్యాణ్ ఎంతో త్యాగం చేశారన్నారు. పవన్ కల్యాణ్ ముందడుగు వేసి టిడిపితో కలవకపోతే అసలు ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడేదే కాదన్న విషయాన్ని ప్రతిపక్ష పార్టీ వైసిపి సైతం ఎన్నోసార్లు మాట్లాడిందన్నారు. సీఎం అభ్యర్థిగా పోటీ చేయాల్సిన ఆయన ప్రజా శ్రేయస్సు కోసం టీడీపీ, బీజేపీని కలిపి కూటమిగా ఏర్పడి 21 సీట్లు మాత్రమే తీసుకుని డిప్యూటీ సీఎం పదవి తీసుకున్నారన్నారు. ఆయన స్థాయికి డిప్యూటీ సీఎం పదవి చిన్నదని రాబోయే రోజుల్లో ఆయన సీఎం అవుతారన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచాక కేంద్ర ప్రభుత్వంతో సమావేశమై రాష్ట్ర రాజధాని అమరావతికి, పోలవరానికి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు భారీగా ఆర్థిక ప్యాకేజీ తీసుకువచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర రాజకీయానికే పరిమితమైన వ్యక్తి కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ప్రచారం నిర్వహించాలని పవన్ కళ్యాణ్ ని కోరిందన్నారు. ఆయన ప్రచారం నిర్వహించిన అన్ని నియోజకవర్గాల్లో బిజెపి విజయ డంకా మోగించిందన్నారు. టీడీపీకి చెందిన పలువురు డిప్యూటీ సీఎంగా లోకేష్ చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారన్నారు. కూటమిగా ఉన్న సమయంలో ఇంకా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కూడా పూర్తవకుండా పదవుల కోసం మాట్లాడితే ప్రతిపక్షాలకు లోకువవుతామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలన బాగుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పది సంవత్సరాల పాటు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఉండాలని ఆకాంక్షిస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో పదవుల అంశాలు తెరపైకి తీసుకువచ్చి కూటమి పార్టీల మధ్య దూరం పెంచే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. వెంటనే దీనిపై పార్టీ పెద్దలు స్పందించి పదవుల కోసం వ్యాఖ్యలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అడుగుజాడల్లో తాము నడుస్తున్నామని కూటమి నాయకులంతా కలిసి పనిచేద్దామని రమేష్ పేర్కొన్నారు.



## దుర్గారావుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 19:**పైడిమెట్ట గ్రామానికి చెందిన ఏపీటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అయిన దున్నా దుర్గారావు తల్లి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. ఈ కార్యక్రమంలో పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్, వైఎస్సార్సీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, నామా ప్రకాశం, వనిమిరెడ్డి శ్రీను, నల్లాకుల వేణు గోపాలకృష్ణ, చామకూరి సత్యనారాయణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# రైతుల సమస్య పరిష్కారానికే రీ సర్వే



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జనవరి 20:**ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న భూముల స్థల వివాదాల పరిష్కారానికి గత ప్రభుత్వం చేసిన అర కొర సర్వే వివాదాల పరిష్కారానికి ఈ రీ సర్వే పరిష్కారం చూపుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే,బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో సోమవారం జిల్లాలోనే ప్రప్రథమంగా తలపెట్టిన రీ సర్వే ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జి, బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రీ సర్వే వల్ల ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు,భూ తగాదాలు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామన్నారు. నవాబుపాలెం లో ఉన్న 690 ఎకరాల భూ సర్వే ను నాలుగు నెలల పాటు సర్వే బృందాలు సర్వే చేపడుతుందని వివరించారు.ఆ బృందాలు చేపట్టిన సర్వేలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మరొక మొబైల్ బృందం దాని శాశ్వత పరిష్కారానికి చొరవ చూపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకే ముందుకు వస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం తోలిన 48 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాలకు జమ చేసి రైతులకు రాబోయే పంటకు పెట్టుబడి పెట్టుకునేందుకు అవకాశం కల్పించామ న్నారు.టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సారథ్యంలో రాష్ట్రానికి పుష్కలంగా నిధులు సమకూరుస్తున్నారని ఆ నిధులు ఏమాత్రం నిరుపయోగం కాకుండా రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నిష్పక్షపాతంగా ప్రజా శ్రేయస్సు కోసం ఖర్చు పెడుతున్నారన్నారు. రోడ్ల కు మరమ్మతులు చేసే పనులు చేపడుతున్నామని, కాస్త ఆలస్యమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ కూడా అందిస్తామని స్పష్టం చేశారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి నిష్పక్షపాతంగా పనిచేస్తుందని రాబోయే నాలుగేళ్లలో దేశంలోని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఆర్డిఓ కతీఫ్ కౌసర్ భానో మాట్లాడుతూ గ్రామంలో రైతులంతా ఈ రీ సర్వే కార్యక్రమానికి సహకరించాలని నాలుగు నెలలపాటు రెవెన్యూ ఉద్యోగులు అంతా గ్రామంలో ముందస్తుగా రైతులకు నోటీసులు ఇచ్చి సర్వే చేపడతారని వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకుని ఇబ్బంది పడ్డ బాలుడికి టిడిపి సీనియర్ నాయకులు మద్దుకూరి ధనరాజు ఆధ్వర్యంలో గ్రామంలో దాతలు రూ. నలభై వేలు అందించగా, వాటితోపాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సొంతంగా మరో 10 వేలు జత చేసి 50,000 ఆర్థిక సాయం అందించారు.వాటితోపాటు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆర్థికంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దుకూరి గంగ భవాని, ఎంపీటీసీ బండి వెంకటలక్ష్మి, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి, పాలురి వెంకటేశ్వరరావు,మద్దాల మణికుమార్, దళిత నాయకులు చాపల రమేష్,బిజెపి నాయకులు నరిసి సోమేశ్వరరావు, తాసిల్దార్ ఎం సునీల్ కుమార్, సర్పంచులు పోతుల అన్నవరం, పీతల బుచ్చిబాబు, శనగన రాంబాబు, బేదపూడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 24న ప్రపంచ బ్యాంకు బృందం పరిశీలన



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,జనవరి 20 :**చెరువు అభివృద్ధి కోసం 20 19 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు నిధులతో ఏపీఐఐఏ టిపి పథకంలో భాగంగా తూములు పునర్నిర్మాణం, చెరువుగట్టు బలోపేతం, తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర టీం పరిశీలకులు సేవా సంస్థ ప్రతినిధి సత్యనారాయణ తెలిపారు. సోమవారం జీలుగుమిల్లి ఊర చెరువు అభివృద్ధిని రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలించారు. చెరువుగట్టు వల్ల ఉపయోగాలు, ఆయకట్టు రైతులకు కలిగిన ప్రయోజనాలు, భూగర్భ జలాలు పెరుగుదల ,తదితర ప్రయోజనాల గురించి స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 24వ తేదీన ప్రపంచ బ్యాంకు బృందం పరిశీలనకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రేవతి, గ్రౌండ్ వాటర్ జెడి శాస్త్రి ,డి ఈ వరప్రసాద్, ఆర్టికల్చర్ అధికారి సుబ్బారావు, రైతులు సిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలు పరిష్కరిస్తూ...





**-డివిజన్ ప్రజల సేవలో కార్పొరేటర్**
**-శునకాల తరలింపుకు చర్యలు**

**ఏలూరు పెన్ పవర్ జనవరి 20**: ఎన్నికలలో గెలిచిన తర్వాత కొంతమంది ప్రజాప్రతినిధులు మరలా ఎన్నికలు వచ్చేవరకు ప్రజలకు ముఖం చాటేస్తుంటారు. కానీ నగరపాలక సంస్థ 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రతిరోజు డివిజన్లో ఇంటింటికి పర్యటిస్తూ, ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. గత ఎన్నికలలో వైసీపీ హోరులో నగరపాలక సంస్థ ఎన్నికలలో తెదేపా గెలిచిన మూడు డివిజన్లలో 28వ డివిజన్ ఒకటి. ఈ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేసిన తగ్గిరాల అరుణ సురేష్ 313 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అప్పటినుండి ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని పుష్పలీల నగర్ 1వ రోడ్డు నుండి 5వ రోడ్డు లో ఉన్న గృహాలను సందర్శించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పలీల నగర్, చెరువుగట్టు, క్రాంతి నగర్ ప్రాంతాలలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నగరంలో వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహించచడానికి నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి చంటి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. హర్యానా కు చెందిన, యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహణకు చర్యలు అందుబాటులోకి రానున్నాయి అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజలు సూచించిన ప్రాంతాల్లో నగరపాలక సంస్థ వాహనాన్ని రప్పించి, శునకాలను తరలించారు.

## జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, జనవరి 20:** కిర్లంపూడి గ్రామంలో చదలవాడ బాబి మాతృమూర్తి ఇటీవలే స్వర్గస్తులయ్యారు. సోమవారం జనసేన ఇంచాల్ తుమ్మలపల్లి రమేష్ బాబి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తొలుత ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే కిర్లంపూడి కి చెందిన జనసేన నాయకులు బోండా నందిబాబు మావయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట గంధం ప్రభాకర్, చిక్కాల కల్కి భగవాన్, బొడ్డేటి రాజు, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను ఉన్నారు.

## ప్రజాసంఘాల కార్యాలయం ప్రారంభోత్సవం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయి: సిపిఎం జిల్లా కార్యదర్శి**



**టి. నరసాపురం, పెన్ పవర్, జనవరి 20 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి విమర్శించారు. మండల కేంద్రమైన టి. నరసాపురం పాత పెట్రోల్ బంక్ ఎదురుగా సోమవారం సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల కార్యాలయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రవి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మండలంలో సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం ఐద్వా, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, బాలల సంఘాలకు అనుబంధంగా కార్యాలయం పనిచేస్తుందన్నారు. ప్రజా సంఘాల పోరాటాలకు కేంద్ర బిందువుగా కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ప్రజా సంఘాల దృష్టి కి తీసుకు రావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు కాల రాస్తున్నాయని మండిపడ్డారు. కార్మిక హక్కును కాపాడుకోవడానికి మండలంలో జరుగుతున్న భూ పోరాటాలకు కేంద్రంగా ప్రజా సంఘాల కార్యాలయం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో మండలంలో ప్రజా సమస్యలు, కార్మికుల హక్కులు కోసం, భూపోరాటాలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు టి మాణిక్యం, నాయకులు అనుమోలు మురళి, సీతారామయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే. విజయలక్ష్మి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మడకం సుధారాణి, మడకం కుమారి, బరగడ కుమారి, జి వెంకట్రావు, సోయం భవాని తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు లక్ష్మీపురంలో స్మశాన వాటిక కు స్థలం కేటాయింపు చేయాలి.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 20:** మండల పరిధి తూర్పు లక్ష్మీపురం గ్రామంలో స్మశాన వాటికకు స్థలం కేటాయింపు చేయాలని బిజెపి శ్రేణులు మండల తహసిల్దార్ ఆర్ వెంకటేశ్వరరావు కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. గత 50 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక ప్రజలు శవ దహన సంస్కారాలకు శవ ఖనన కార్యక్రమానికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తక్షణం స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని భారతీయ జనతా పార్టీ మండల రూరల్ అధ్యక్షులు నీలి సురేష్,పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజా అన్నారు.సోమవారం నాడు బిజెపి ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండల తాసిల్దార్ కు స్మశాన వాటికకు స్థలం కేటాయింపు నిమిత్తం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సురేష్, రాజా మాట్లాడుతూ తూర్పు లక్ష్మీపురం గ్రామంలో సుమారు 50 సంవత్సరాలు నుంచి స్మశానం లేదని అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం కిమ్మూరు గ్రామానికి శవాలను తీసుకువెళ్లి ఖనన చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని,కిమ్మూరు గ్రామ ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని ఆయన అన్నారు.తక్షణం స్మశాన వాటికకు స్థలం కేటాయించితే ప్రజలు ఇబ్బంది పడకుండా ఉంటారని తాసిల్దార్ని కోరడం జరిగిందని,దీంతో తాసిల్దార్ సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో మీకు స్థలాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పతివాడ వెంకటేశ్వరావు,మండల నాయకులు బండారు సూరిబాబు గరికినాగు,కర్రెడ్ల యేసు, తూర్పు లక్ష్మీపురం గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జనవరి 20:** నవాబ్ పాలెం గ్రామం నుండి జగన్నాథపురం గ్రామం వెళ్లే రహదారిని, అక్కడ జరుగుతున్న పనుల నాణ్యతను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో భాగంగా గతంలో నిర్వహించిన పల్లెపోరు, ఎలక్షన్ క్యాంపెయినింగ్ కార్యక్రమంలో అక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు మాసాల గడవకముందే ఎనర్జీఎస్ నిధుల నుంచి 61 లక్ష రూపాయలతో బీటీ రోడ్డును వేయించి మాటను నిలబెట్టుకున్నారు. గత ప్రభుత్వం గోతులు కూడా పూడ్చలేని దీనస్థితిలో వ్యవహరించిందని విమర్శించారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం అని గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రతి పల్లెలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఆయన వెంట ఈతకోట తాతాజీ, అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి,పాలూరి వెంకటేశ్వరరావు, నర్సి సోమేశ్, మద్దాల మణికుమార్, నల్లగంచు రాంబాబు, చాపల రమేష్, గట్టిం నాని, అడ్డగర్ల సూరి, బైయనపాలెపు ముఖేష్ అధికారులు ఉన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం



**రావులపాలెం పెన్ పవర్ జనవరి 20:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాడు గ్రామ సమీపంలో ఎన్ హెచ్ 216 రోడ్డు పక్కన గుర్తు తెలియని పురుషుని మృతదేహం బయటపడింది. రావుడుపాడు నేషనల్ హైవే 216 రోడ్డు వంతెన సమీపంలో చెట్ల మధ్య సుమారు 30 నుంచి 35 సం, పురుషుని మృతదేహం ఉన్నట్లు స్థానిక వీఆర్వో ఇచ్చిన సమాచారంపై రావులపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంటి తెలిపారు. చనిపోయిన వ్యక్తి ఎరుపు రంగు షర్టు లేత గోధుమ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. జుట్టు కొద్దిగా ఉన్నది. చనిపోయిన లారీ క్లీనర్,డ్రైవర్ అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తపరుస్తున్నారు. చనిపోయిన వ్యక్తిని బంధువు గుర్తుపట్టడానికి కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి లో ఉంచినట్లు స్టేషన్ ఎస్ఐ తెలిపారు.

## వైభవంగా రుద్రహోమం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 20:**శ్రీదేవి మహంకాళి అమ్మ 45వ వార్షికోత్సవంలో భాగంగా ఎనిమిదో రోజు నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు నాగబాబు ఆధ్వర్యంలో రుద్ర హోమం వైభవంగా సోమవారం జరిగింది. ఉదయం 8 గంటల నుండి అమ్మవారి ఆలయ సన్నిధానంలో అనుముల సాయి పంతులు, అనుముల ఫణి శంకర్ బ్రహ్మత్వంలో లక్ష్మీ గణపతి, లలితా సహస్రనామ, దుర్గా సప్తశతి, సుదర్శన, మహాకాళి శ్రీ సూక్తం శ్రీ రుద్రం హోమం, అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్టి కమిషన్ చైర్మన్ ని కలిసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 20 :**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహాయపడాలని ఎస్టి కమిషన్ చైర్మన్ డి వి జి శంకరరావుని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు కోరారు .సోమవారం పోలవరం ప్రాజెక్టు ను సందర్శించడానికి వచ్చిన ఎస్టీ కమిషన్ చైర్మన్ కి ఎమ్మెల్యే బాలరాజు స్వాగతం పలికారు .పాపికొండలు విహారయాత్ర, టూరిజం అభివృద్ధి చేయడం వలన గిరిజన ప్రజలకు న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు .అభివృద్ధికి మా వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. ఎస్టి కమిషన్ చైర్మన్ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి అయ్యేలా చూస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునిపర్తి చిన్ని, రాము, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జగ్గంపేటలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20**: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట పశువుల ఆసుపత్రి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం జగ్గంపేట పశువైద్యశాలలో ఈ ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందులు పంపిణీ, గర్భ కోశ వ్యాధులకు చికిత్స, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. కావున రైతులంతా పాల్గొని ఈ శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.

# పొలిట్ బ్యూరో లోకి రామ్మోహన్ నాయుడు..

**విజయవాడ, జనవరి 20, పెన్ పవర్:** పొలిట్ బ్యూరోలో పని చేసే అదృష్టం కింజరాపు కుటుంబానికి మరోసారి వరించనుంది. అప్పట్లో దివంగత నేత ఎర్రన్నాయుడు పొలిట్బ్యూరో సభ్యుడిగా పని చేశారు. ఇప్పుడు రామ్మోహన్నాయుడికి ఈ అవకాశం దగ్గనుంది. ఈ విషయంలో టీడీపీ యువనేత లోకేష్ ఓ నిర్ణయానికి వచ్చినట్టు అత్యంత విశ్వసనీయవర్గాల సమాచారం. వాస్తవానికి టీడీపీ పొలిట్ బ్యూరో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయి. పాత తరానికి విశ్రాంతినిచ్చి, కేవలం వారియర్స్‌ను మాత్రమే తీసుకోవాలని యువనేత భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా తన సొంత టీంను సిద్ధం చేసుకుంటున్నారు. భవిష్యత్తు రాజకీయాల దృష్ట్యా ప్రతిపక్షంపై ఒంటికాలిపై లేచే నేతలకు ఆ స్థాయిలో గౌరవం ఇవ్వాలని భావిస్తున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళం నుంచి రామ్మోహన్‌కు అవకాశం ఇవ్వనున్నారు. తెలుగుదేశం పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీలోకి సిక్కోలు చిన్నోడు ఎంట్రీ దాదాపు ఖరారైంది.తెలుగుదేశం పార్టీలో పొలిట్ బ్యూరో అంటే అత్యున్నత క్రియాశీలక రాజకీయ కమిటీ. అత్యున్నత నిర్ణాయక శక్తిగాను భావిస్తారు. ఇందులో 22 మంది సభ్యులు ఉంటారు. పార్టీ పరంగా ఏ నిర్ణయం తీసుకోవాలన్న పొలిట్ బ్యూరోలో చర్చించిన తరువాతే ఓ అభిప్రాయానికి వస్తారు. వాస్తవానికి అంతిమ నిర్ణయం చంద్రబాబుదే అయినా.. అందరి అభిప్రాయాలూ తీసుకోవటం పార్టీలో ఆనవాయితీగా వస్తోంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇదే విధానం కొనసాగుతోంది. ఈ పదవుల్లో ఉన్నవారికి పార్టీలో ఎంతో పలుకుబడి ఉంటుంది. ఇక పార్టీ అధికారంలో ఉండే సమయంలో పొలిట్ బ్యూరో సభ్యులకు ఎంతో విలువ ఉంటుంది. ప్రస్తుతం 164 మంది సభ్యులతో ప్రభుత్వాన్ని నడుపుతున్న టీడీపీకి సొంతంగా 135 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇందులో కొంతమంది పొలిట్ బ్యూరో సభ్యులు ఉండగా, వారి బంధువులు, వారసులు కూడా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఇక 22 మంది పొలిట్ బ్యూరో సభ్యుల్లో ఎక్కువ మంది చంద్రబాబు సహచరులు. దాదాపు 80 శాతం మంది 70 ఏళ్లు పైబడిన వారు. వచ్చే ఎన్నికల నాటికి వీరు రిటైరయ్యే అవకాశం ఉన్నందున వీరి స్థానంలో ఇప్పుడే కొత్తవారిని పొలిట్ బ్యూరోలోకి తీసుకోవాలన్న ప్రతిపాదన పార్టీ పరిశీలిస్తోందని తెలుస్తోందివచ్చే ఎన్నికల నాటికి పార్టీ బాధ్యతలను యువనేత లోకేశ్‌కు పూర్తి స్థాయిలో అప్పజెప్పాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. అందుకే ప్రభుత్వంలో లోకేశ్ ప్రాధాన్యం పెంచాలని, ఆయనకు ఉప ముఖ్యమంత్రి హె?దా ఇవ్వాలని కూడా కార్యకర్తలు కోరుతున్నారు. ఇదే సమయంలో పార్టీలో తన జట్టుకు కీలక బాధ్యతలు అప్పగించేలా లోకేశ్ ప్రయత్నిస్తున్నట్లు



చెబుతున్నారు. ఆ ఆలోచనతోనే పొలిట్ బ్యూరోలోకి యువరక్తం ఎక్కించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో ఉన్న వారిలో శ్రీనివాసులురెడ్డి, గుమ్మడి సంధ్యారాణి, కొల్లు రవీంద్ర వంటి కొద్ది వారిని మాత్రమే కొనసాగించాలని అనుకుంటున్నారని సమాచారం. ఇక కొత్తగా పొలిట్ బ్యూరోలోకి వచ్చేవారిలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు, చింతకాయల విజయ్, పరిటాల శ్రీరామ్, టీజీ భరత్, విశాఖ ఎంపీభరత్, యనమల దివ్య, మంత్రి సవిత, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వంటివారి పేర్లు వినిపిస్తున్నాయి. పార్టీలో లోకేశ్ ముద్ర స్పష్టంగా ఉండాలంటే ప్రత్యర్థులతో రాజీపడకుండా ఫైట్ చేసే నాయకులు కావాలని భావిస్తున్నారు. అందుకే తనకు బాగా సన్నిహితమైన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.పార్టీలో ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే పొలిట్ బ్యూరో నియామకాల్లో 30 శాతం మంది కొత్తవారికి, యువనాయకత్వానికి అవకాశమివ్వాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హె?దాలో నారా లోకేశ్ ప్రతిపాదిస్తున్నారు. పార్టీ భావినేత లోకేశ్ నోటి నుంచి ఈ మాట వచ్చిన నుంచి పొలిట్ బ్యూరోలో చంద్రబాబు సహచరులకు బైబై చెప్పడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కేఈ కృష్ణమూర్తి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప, వర్ల రామయ్య, కిమిడి కళావెంకటరావు, నక్కా ఆనందబాబు, బాలకృష్ణ, ఎండీ షరీఫ్, ఎన్ఎండీ ఫరూక్, పితాని సత్యనారాయణరావు ఉన్నారు. వీరంతా సీనియర్లు. వీరి వయసు దాదాపు 70 ఏళ్లు పైమాటే. ఇక వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, బొండా ఉమ, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, గుమ్మడి సంధ్యారాణి మాత్రమే 50 ఏళ్లకు అటు ఇటుగా ఉన్నారు. దీంతో త్వరలో జరిగే పొలిట్ బ్యూరో నియామకాల్లో దాదాపు 14 మందికి బైబై చెప్పనున్నారు. అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు ఇప్పటికే ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కానీ పొలిట్ బ్యూరోలో కొనసాగుతున్నా రు. అయితే వీరిని ఈసారి కొనసాగిస్తారా? లేదా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇక కేఈ కృష్ణమూర్తి వయసు మీరడంతో రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. సోమిరెడ్డి, వర్ల రామయ్య, ఫరూక్, షరీఫ్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అయ్యన్నపాత్రుడు వంటి వారు వయోభారంతో సతమతమవుతున్నారు. దీంతో వీరి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని పార్టీ భావిస్తోందని చెబుతున్నారు

# బుద్ధుని చుట్టూ అసాంఘిక కార్యకలాపాలా...

**శ్రీకాకుళం, జనవరి 20, పెన్ పవర్:** బుద్ధుని విగ్రహం చుట్టూ అసాంఘిక కార్యక్రమాలకి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. నిత్యం రాత్రిపూట గుప్త నిధుల కోసం దుండగల తవ్వకాలలో విలువైన సంపద తరలిపోతుంది. పాలవలస, రావివలస గ్రామాల మధ్య 175 ఎకరాల్లో విస్తరించి ఉంది దంతపురి కోట. క్రీస్తుపూర్వం 261లో అశోక్ చక్రవర్తి చేసిన కళింగయుద్ధం తర్వాత ఈ క్షేత్రం ప్రాచుర్యంలోకి వచ్చినట్లు చరిత్ర చెబుతోంది.దంతపురి వంశానికి రాజైన కళింగ ఖారవేలుని కాలంలో ప్రాముఖ్యత సంతరించుకుంది ఈ దంతవరకు కోట కళింగ రాజుల రాజధానిగా దంతపురికి విశిష్ట స్థానం ఉంది. ఇక్కడ ఈ విగ్రహం హైదరాబాదులో ఉన్న విగ్రహం కి చాలా సంబంధాలు ఉన్నాయని స్థానికంగా చెబుతూ ఉంటారు.రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులు 35సంవత్సరాల కిందట చేపట్టిన తవ్వకాల్లో దంతపురి ఆనవాళ్లు బయటపడ్డాయి. ఇక్కడి కోటలో 30 అడుగుల ఎత్తయిన ప్రాకారాలు, కోటకు నలుదిక్కులా ద్వారాలు ఉండేవని తెలిసింది.. అలా నిధులు కోసం ఎప్పుడు పడితే అప్పుడు తవ్వకాలు చేసేవారు ఇదంతా రాజులు రాజులు చే నిర్మించబడిన చాలా ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయి ఇప్పుడు ఇల్లులు అవన్నీ కట్టుకొని ఇలా ఉండిపోయింది.దంతపురి రాజులు ఇక్కడ ఉండేవారు యుద్ధాన్ని ప్రకటించి అశోక్ చక్రవర్తి వస్తే ఇక్కడ బుద్ధుడు యొక్క కొన్ని ఆనవాళు చూసి వాళ్ళు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు అంత చరిత్ర కలిగింది ఈ ప్రాంతం. ఇక్కడ నిధులు అయితే మాత్రం చాలా వరకు ఉన్నాయి ఎందుకు ఎందుకంటే నేను కూడా ఇది తవ్వకాలకు వెళ్లిన వాడిని ఈ తవ్వకాల్లో వెళ్లి కొన్ని బిందెలను కూడా తీసుకొని వచ్చి వేరే దగ్గర ఇంట్లో దాచేవాళ్ళం తర్వాత సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వాళ్ళు వచ్చి అవన్నీ పట్టుకొని వెళ్లిపోయారు మాకు తవ్వినందుకుగాను 50 రూపాయలు కూలి కూడా ఇచ్చారు. ఇక్కడ మద్యం అనేది చాలా వరకు ఆ విగ్రహం వద్ద సేవిస్తూ ఉంటే మేము అడ్డుకట్ట వేసాం సరైన సెక్యూరిటీ కూడా ఇక్కడ ఎవరూ లేరు ఏం చేస్తాం తప్పని పరిస్థితుల్లో దాన్ని అలా ఉంచవే.యుద్ధం చేయడానికి వచ్చిన రాజు ఈ రాయి దగ్గరికి వచ్చి ఆశ్చర్యపోయాడు రెండు రాయలను ఇలా కలిపి కొట్టడంతో దీని కుట్టు రాయి అని అంటారు స్థానికంగా దీన్ని ఎవరైనా సరే ఏదైనా చేయాలనుకుంటే మరి రెండోసారి ఆ వ్యక్తి కనిపించారంట ఇక్కడ వారికి మూఢనమ్మకం.. దంతపురిలో ఉండే వస్తువులు చాలా అరుదైనవి ప్రపంచంలో ఎక్కడా లేని అరుదైన వస్తువులన్నీ కూడా ఇక్కడ దొరికే ఇవన్నీ కూడా హైదరాబాద్ మ్యూజియంలో ఉంచారు. సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఏమైనా తలుచుకుంటేనే తప్ప దీన్ని అయితే ఏమీ చేయలేని పరిస్థితి. గుప్తనిధుల కోసం ఇప్పటికీ అక్కడ గ్రామస్తులు ఎక్కడ కడితే అప్పుడు తవ్వుతూ ఉంటారు కానీ ఎవరు ఏమి చేసేది ఉండదు. ప్రభుత్వం తరపున మేము ఎన్నోసార్లు సిఫార్సులు పంపించినప్పటికీ అది తూతూ మంత్రంగానే అవుతుంది తప్ప ఇప్పుడు కూడా ఫేవర్ గా రాలేదు గుప్తనిధుల కోసం గానీ తవ్వితే చాలా నిధులు కిందన ఉండడం మాట వాస్తవం.టూరిజం శాఖ అధికారి నారాయణరావు ఏబీపీతో చెప్పారు.బుద్ధుడు నడిగాడిన ప్రాంతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది ఈ ప్రాంతం కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి చోటుచేసుకుంది మందుబాబులకు అడ్డాగా మారింది. అభివృద్ధికి చేస్తే మాత్రం బుద్ధుని యొక్క అవశేషాలు ఉన్న ప్రాంతం కింద ఎంతో ఉపయోగాలుంటాయి ఇప్పటికీ ఆ ప్రాంతంలో తవ్వకాలు గాని చేస్తే ఎంతో నిధులు కూడా ఉన్నాయని చెప్పేసి స్థానికంగా చెబుతుంటారు కానీ ఆ ప్రాంతంలో చాలావరకు మద్యం సేవించి ఇతర అసాంఘిక కార్యకలాపాలకు కేరాపర్తిగా నిలిచింది. కానీ కొన్ని ప్రాంతాల్లో బుద్ధిని అవశేషాలు ఉన్నాయని అందరూ అంటూ ఉంటారు కానీ ఎటువంటి ఉపయోగం అయితే లేకుండా ఈ ప్రాంతాన్ని వదిలేశారు..బుద్ధుని అవశేషాలు. ఈ ఉన్న ఈ ప్రాంతంలో చాలావరకు లంకె బిందెలతో కిందన నిధులు ఉన్నాయని ఒక అపోహనేది ఇప్పుడు నుంచే ఉంది అయితే గతంలో ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఈ ప్రాంతాన్ని తవ్వించి చూడగా కొంత నిధులు వచ్చి రావడంతో ఆ సరుకునంతా కూడా హైదరాబాద్ మ్యూజియంలో పెట్టారని టూరిజం శాఖ అధికారి చెప్తున్నారు. ఆ తర్వాత ఆ గ్రామస్తులు ఆ నిధులు తవ్వకాలు ప్రారంభించి ఎప్పటికప్పుడు తగుతూ ఉండేవారు కొంతమందికి పూర్వం దొరికింది అనేవారు అయితే ఇప్పుడు కూడా దాన్ని తబకాలు చాలా వరకు చేస్తూ ఉంటే ఆ భూములు చాలా వరకు అన్యాక్రాంతులు కూడా అయిపోయాయి. ఈ ప్రాంతంలో ఎక్కడ ఇల్లు కట్టిన లోతుగా తవ్విన ఏదో ఒక ప్రాంతంలో నిధి దొరుకుతుంది అని ఒక అపోహ అయితే ఇప్పటికే నడుస్తుంది.ఒక పెద్ద కొండ రాయల మధ్య తెల్లటి దారంతో కుట్టినట్టు కనిపిస్తుంది ఈ ప్రాంతం ఈ ప్రాంతాన్ని కుట్టు రాయి అని కూడా పిలుస్తారు అయితే దీనికి ఒక చరిత్ర కూడా ఉంది. దీని కింద ఎన్నో గుప్త నిధులు ఉన్నాయని దీని తవ్వే వారు ఎవరైనా వస్తే వారు అక్కడే చనిపోతారని అక్కడ వారు నమ్ముతూ ఉంటారు అలా రెండు మూడు సార్లు జరిగాయి అని కూడా చెబుతూ ఉంటారు అయితే కొంత నిధులను ఇందులో దాచిపెట్టి అప్పటి ప్రకారంగా దాన్ని కొట్టారు కనుక కుట్టు రాయి అని కూడా అంటారు. కుట్టు రాయి ప్రాంతంలో ఎవరూ కూడా ఎక్కువసేపు ఉండరు ఎందుకంటే ఆ ప్రాంతం కొంచెం భయంగా ఉంటుంది అక్కడ ఏమో భయంకర జంతువు ఉందని వాళ్ళ నమ్మకం ఇక పక్కన పెడితే దాన్ని ఒకసారి తవ్వేందుకు ప్రయత్నం చేసిన ఒక వ్యక్తి మళ్ళీ కనిపించలేదని పూర్వీకులు చెబుతూ ఉంటారు అలా కొంతమంది కూడా ఎంతో ప్రయత్నాలు చేసినప్పటికీ ఎవరికీ కూడా దొరకలేదు దాన్ని ఎవరూ తప్పేందుకు సాహసం చేయలేదు.

# ఏపీలో భూముల రీ సర్వే

**ఒంగోలు, జనవరి 20, పెన్ పవర్:** ఏపీలో భూముల రీ సర్వే మళ్లీ షురూ అయింది. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామంలోనూ ప్రభుత్వ భూముల్ని కొలుస్తున్నారు. జనవరి 10వ తేదీ నుంచే ఈ ప్రక్రియ నడుస్తోది. ఇక ఈనెల 20వ తేదీ నుంచి ప్రైవేట్, వ్యవసాయ భూములను కొలువనున్నారు.రాష్ట్రంలో భూముల రీ సర్వే మళ్లీ మొదలైంది. జనవరి 10వ తేదీ నుంచి సర్కార్ భూముల లెక్కలను తీస్తున్నారు. పక్కాగా కొలుస్తూ రికార్డు చేస్తున్నారు. ఇందుకోసం ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామాన్ని ఎంచుకున్నారు. అయితే ఇక జనవరి 20ప్రైవేట్, వ్యవసాయ భూములకు కొలతలు వేయనున్నారు. ఈ మేరకు రెవెన్యూ యంత్రాంగం రంగం సిద్ధం చేసింది.భూముల రీసర్వేకు సిద్ధమైన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కీలక ప్రకటన చేశారు. భూ యజమానుల సమక్షంలోనే రీసర్వే చేస్తామని స్పష్టం చేశారు. హద్దుల విషయంలో సరైన స్పష్టత ఇస్తామని చెప్పారు. యజమానులు భూమి వద్దకు వచ్చి హద్దులు చూపించేందుకు 3 సార్లు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. కొలుతల సమయంలో యజమాని రాకుంటే? వీడియో కాల్ ద్వారా ప్రక్రియను పూర్తి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్‌ల ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తామని వివరించారుగత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఏపీలో భూముల రీసర్వే చేపట్టారు. అయితే ఇందులో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి ప్రభుత్వం చెబుతోంది. వీటిని సరి చేసేందుకే భూములను రీసర్వే చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం జరగబోయే సర్వేకు సంబంధించిన ముఖ్య వివరాలు ఇక్కడ చూడండి?.వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే చేయగా



అనేక లోపాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం గుర్తించింది. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి? దరఖాస్తులను స్వీకరించింది.

రెవెన్యూ సదస్సుల్లో లక్షా 80 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ముఖ్యంగా 22-ఎ జాబితాలో అక్రమంగా ప్రజల భూములను చేర్చారని గుర్తించింది. ఈ లోపాలన్నింటిని సరి చేసేందుకు పకడ్బందీగా భూముల రీసర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.

ముందుగా ప్రభుత్వ భూములను కొలిచేందుకు జనవరి 10వ తేదీ నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామాన్ని ఎంచుకున్నారు. ఈ గ్రామాల్లో సర్వే నడుస్తోంది.

జనవరి 20వ తేదీ నుంచి ప్రైవేట్, వ్యవసాయ భూముల్లో రీసర్వే చేపడుతారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద రీ-సర్వే ప్రారంభిస్తారు.

గ్రామాన్ని బ్లాకులుగా విభజించి రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టనుంది. ప్రతి బ్లాక్ లో 250 ఎకరాలకు మించకుండా చర్యలు చేపట్టనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

ప్రతి బ్లాక్‌కు ఇద్దరు సర్వేయర్లు, వీఆర్వో, ఒక వీఆర్ఏ ఉంటారు. ఈ బృందం సర్వే నంబర్ల ఆధారంగా భూముల యజమానులతో వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయనుంది. ఈ గ్రూప్ ల ద్వారా ఎప్పకికప్పుడు సమాచారం అందిస్తారు.

భూ యజమానుల సమక్షంలోనే రీ-సర్వే చేయనున్నారు. ఇదే విషయాన్ని మంత్రి అనగాని వెల్లడించారు. హద్దుల గుర్తింపు విషయంలో జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. భూ యజమాని ఫీల్డ్ వద్దకు రాకపోతే? వీడియో కాల్ ద్వారా హద్దులు చూపించే అవకాశం ఉండనుంది.

గతంలో నిర్వహించిన సర్వేలో ఏకపక్షంగా సర్వే చేశారని..అనేక తప్పులు దొర్లాయని.. అలాంటి పరిస్థితి ప్రస్తుత సర్వేలో ఉండొద్దని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను ఇచ్చింది.

గతంలో జరిపిన రీసర్వే ఫిర్యాదులను పరిష్కరించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. వాటన్నింటినీ కూడా పరిష్కరించి కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వనుంది.

గతంలో మాదిరిగా కాకుండా పాస్ బుక్ రూపం కూడా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు క్యూర్ కోడ్ ఉండనుంది.

## పవన్ చుట్టూ ఏం జరుగుతోంది...

**విజయవాడ, జనవరి 20, పెన్ పవర్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంప్ ఆఫీస్ దగ్గర డ్రోన్ సంచారం కలకలం రేపింది. క్యాంపు కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ ఎగురవేశారు. మధ్యాహ్నం సమయంలో డ్రోన్ ఎగిరినట్లు గుర్తించారు. అప్రమత్తమైన క్యాంప్ ఆఫీస్ సిబ్బంది.. భద్రతా కారణాల దృష్ట్యా డీజీపీ కార్యాలయానికి సమాచారం అందించారు. గుంటూరు జిల్లా



కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారుమంగళగిరిలోని జనసేనాని పవన్ కల్యాణ్ క్యాంప్ ఆఫీస్ పైన, పార్టీ కార్యాలయంగా నిర్మాణంలో ఉన్న భవనంపైన కూడా ఒక గుర్తు తెలియని డ్రోన్ ఎగిరినట్లు కార్యాలయ సిబ్బంది గుర్తించారు. మధ్యాహ్నం 1.30 గంట నుంచి 1.50 నిమిషాల మధ్య ఈ డ్రోన్ పలుమార్లు ఎగిరినట్లుగా కార్యాలయ సిబ్బంది గుర్తించారు. ఆ వెంటనే సిబ్బంది అలర్ట్ అయ్యారు. దీని గురించి పవన్ కల్యాణ్ కు సమాచారం ఇచ్చారు. అలాగే డీజీపీకి, గుంటూరు కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశారు. దాంతో పాటు గుంటూరు ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశారుడిప్యూటీ సీఎంగా ఉన్న వ్యక్తి నివాసం ఉంటున్న క్యాంపు కార్యాలయం, అలాగే పార్టీ కార్యాలయానికి సంబంధించి అనుమతి లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ ఎగురవేయడం అన్నది భద్రతా కారణాల దృష్ట్యా కాస్త ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు ఉంటాయి. కాబట్టి, వెంటనే డీజీపీకి ఫిర్యాదు చేశారుదీనిపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ డ్రోన్ ఎవరు ఎగురవేశారు? ఎందుకు ఎగురవేశారు? పొరపాటున వచ్చిందా? లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా? ఇలా అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కొన్ని రోజుల క్రితం జనసేనాని క్యాంపు కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించడం తీవ్ర కలకలం రేపింది. అటు పవన్ కల్యాణ్ విజయనగరం పర్యటనలో నకిలీ పోలీస్ అధికారి హల్ చల్ చేయడం జరిగింది. ఈ ఘటనల నేపథ్యంలో దీనిపై పోలీసులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ నేతలు చెబుతున్నారు. డ్రోన్ ఎగురవేసిన వారి వివరాలు వీలైనంత తొందరగా తెలుసుకుని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## విపరీతంగా పెరిగిన కొబ్బరి ధర...

**రాజమండ్రి, జనవరి 20, పెన్ పవర్:**మహా కుంభమేళాలో గోదావరి జిల్లాల కొబ్బరిని ఉపయోగిస్తున్నారు. దీంతో కురిడీ కొబ్బరికి రికార్డు స్థాయిలో ధరలు పలకడంతో కొబ్బరి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుంభమేళా గోదావరి జిల్లాల్లోని కొబ్బరి మార్కెట్‌కు పెద్ద వరంగా మారింది.

ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో గోదావరి కొబ్బరిని ఉపయోగిస్తోన్నారు. దీంతో రికార్డు స్థాయిలో ధరలు పెరిగి, కొబ్బరి రైతులకు లాభాన్ని తెచ్చిపెడుతోంది. దీంతో రైతుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. అంతేకాకుండా గోదావరి జిల్లాల కొబ్బరిని మహా కుంభమేళాలో ఉపయోగించడం మహా ప్రసన్నంగా రైతులు భావిస్తోన్నారు. దీంతో కుంభమేళా గోదావరి జిల్లాల్లోని కొబ్బరి మార్కెట్‌కు పెద్ద వరంగా మారింది.ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కేంద్రంగా జరుగుతున్న ఈ మహాకుంభమేళాకు వస్తున్న భక్తులు నదీ మాతకు అర్పించేందుకు కురిడీ కొబ్బరిని వినియోగిస్తారు. దీంతో గోదావరి జిల్లాల కొబ్బరికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా ధరలకు రెక్కలొచ్చి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో దొరికే కురిడీ కొబ్బరి ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. ప్రతి ఏటా ఎగుమతి అవుతున్నప్పటికీ, ఈ ఏడాది మహా కుంభమేళా జరుగుతుండటంతో కొబ్బరి ఎగుమతులు విపరీతంగా పెరుగుతున్నాయి.దీంతో ఇప్పటి వరకు అంతంతమాత్రంగా ఉన్న ఈ కురిడీ రకం కొబ్బరికి ధర అనూహ్యంగా పెరిగింది. కొబ్బరి పంటకు కేరాఫ్ అడ్రస్‌గా కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో పంట ఎక్కువ ఉత్పత్తి అవుతోంది. కొబ్బరి మార్కెట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌లో కురిడీ కొబ్బరి 1000 కాయల ధర రూ.17 వేలు నుంచి రూ.20 వేల వరకూ పలుకుంది. పాతకాయలో గండేరా రకం 1000 కొబ్బరి కాయల ధర రూ.20 వేలు వరకు ఉంది.దీనిలో గటగట రకం రూ.17,500 వరకు ఉండగా, కొత్త కాయలో గండేరా రకం రూ.19 వేలు, గటగటా రకం రూ.16 వేలుగా ఉంది. కురిడీ కొబ్బరి మార్కెట్ చరిత్రలో గండేరా రకం 1000 కొబ్బరి కాయలకు రూ.20 వేల పలకడం ఇదే తొలిసారి. 2016లోని కుంభమేళా సందర్భంగా 1000 కొబ్బరి కాయలు రూ.18 వేలు మాత్రమే ఉండేది. ఇదే ఇప్పటి వరకు గరిష్ఠ ధరగా ఉంది. అయితే ఈ రికార్డుకు బ్రేక్ పడి ఇప్పుడు ఏకంగా రూ.20 వేలు దాటుతోంది.ఉత్తరాది రాష్ట్రాల్లో నదీమ్మ తల్లికి భక్తులు నేరుగా కొబ్బరి కాయలు అర్పిస్తుంటారు. కురిడీ కొబ్బరి అధికంగా ఉత్పత్తయ్యే తమిళనాడు, కేరళలో సైతం ఉత్పత్తి తగ్గడంతో గోదావరి జిల్లాల కురిడీ కొబ్బరి ఎగుమతులు పెరిగాయి. రోజుకు రూ.8 లక్షల విలువ చేసే కురిడీ కొబ్బరి 20కి పైగా లారీల్లో ఎగుమతి అవుతోన్నాయి. సాధారణంగా జరిగే ఎగుమతులకు కుంభమేళా తోడవ్వడంతో ఎగుమతులు పెరుగుతున్నాయని, దీంతో కురిడీ కొబ్బరికి ధర పెరిగిందని మార్కెట్ నిపుణులు తెలుపుతున్నారు.మార్కెట్‌లో కొబ్బరికి మంచి ధర రావడంతో రైతుల్లో, వ్యాపారుల్లో ఆనందం నెలకొంది. ఎనిమిదేళ్ల తరువాత కురిడీ కొబ్బరి ధర రూ.20 వేలకు తాకడంతో శుభపరిణామంగా రైతులు ఫీలవుతున్నారు. మహా కుంభమేళాలో డిమాండ్ పెరగడం, తమిళనాడు, కేరళ నుంచి ఉత్పత్తి తగ్గడంతో గోదావరి జిల్లాల కురిడీ కొబ్బరి ధర పెరగడానికి కారణం అయింది. రాష్ట్రం నుంచి మహా కుంభమేళాకు కొబ్బరి కాయలు వెళ్లడంతో కాసులు కురవడం, దేవుని చెంతకు చేరడం మహా ప్రసన్నంగా రైతులు భావిస్తున్నారు. 2027లో జరగబోయే గోదావరి పుష్కరాల్లో కూడా గోదావరి జిల్లాల కొబ్బరే సరఫరా కానున్నట్లు రైతులు చెబుతున్నారు.

## డివైడర్ ను ఢీకొన్న బైకు..వ్యక్తి మృతి

**విజయవాడ: పెన్ పవర్:**కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలంలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై కెసిపి ఫ్లే ఓవర్ వద్ద బైక్ అదుపు తప్పి ఫ్లే ఓవర్ గోడను ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతులు కాకినాడ జిల్లాకు చెందిన దాసరి నిమ్స్ చంద్రం(23)..ముక్త దుర్గ బాబు (24)గాపోలీసులు గుర్తించారు. కాకినాడ నుండి హైదరాబాదు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని, మంచు ప్రభావం, అతివేగం ప్రమాదానికి కారణమని పోలీస్ వర్గాలు తెలిపాయి. కేసు నమోదు చేసిన పమిడిముక్కల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**తిరుపతి: పెన్ పవర్:**రేణిగుంట మండలం కుక్కల దొడ్డి మామండూరు మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగాఇంది. ప్రయివేటు బస్సు, కారు డీ కొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. పలువురికి గాయాలు గాయ్యాయి. మృతులు అంజలి దేవి (40), సందీప్ (45). వేగంగా ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జు అయింది. పోలీసులు సంఘం స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## కోల్కతా ట్రైనీ హత్యాచార దోషికి శిక్ష ఖరారు

**పెన్ పవర్:** దేశంలో సంచలనం సృష్టించిన కోల్కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో సీల్దా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. దోషిగా తేలిన సంజయ్ రాప్కి జీవితఖైదు విధిస్తూ తీర్పిచ్చింది. గతేడాది ఆగస్టు 9న ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిని అత్యాచారం, హత్యకు గురైంది. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ దారుణానికి ఒడిగట్టిన వారికి ఉరే సరైన నిర్ణయమని డిమాండ్లు వచ్చాయి

# ఆ జట్టు కొంటుందని భయపడ్డా.. ధోనీ సలహా మర్చిపోలేను: రిషబ్ పంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ ఎంపికయ్యాడు. లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా ఈ విషయాన్ని సోమవారం (జనవరి 20) అధికారికంగా ప్రకటించాడు. ఈ సందర్భంగా పంత్ విలేఖరుల సమావేశంలో మాట్లాడాడు. "నేను నా జట్టు కోసం 200 శాతం పని చేస్తాను. గొప్ప ఫలితాలు అందించడానికి నా శక్తి మేరకు నేను ప్రయత్నిస్తాను. కెప్టెన్సీ చేపట్టడం చాలా ఆనందాన్ని ఇస్తుంది. జట్టును నడిపించడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను". అని పంత్ అన్నాడు. ఇక ఇదే మీటింగ్ లో తన మనసులోని మాటలను పంచుకున్నాడు. ఆక్షన్ జరిగే సమయంలో నాకు ఒకే ఒక టెన్షన్ ఉందని.. పంజాబ్ కింగ్స్ తనను కొంటుందని భయపడ్డానని పంత్ చెప్పుకొచ్చాడు. అయితే పంత్ ఈ మాటలను సరదాగా అన్నట్టు అర్థమవుతుంది. నిజానికి మెగా ఆక్షన్ ముందు అందరికంటే ఎక్కువగా పంజాబ్ కింగ్స్ వద్దే ఎక్కువ డబ్బు ఉంది. పంత్ కోసం పంజాబ్ భారీ మొత్తం వెచ్చించడానికి సిద్ధమైంది. అయితే పట్టు వదలకుండా లక్నో ఫ్రాంచైజీ పంత్ ను రూ. 27 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై ప్రశంసల వర్షం కురిపించాడు. ధోనీ తనకు ఇచ్చిన సలహా చాలా విలువైనదని పంత్ అభిప్రాయపడ్డాడు. ప్రాసెస్ మీద ఫోకస్ చెయ్. ఫలితం అనుకున్న విధంగా వస్తుంది. అని ధోనీ తనకు చెప్పిన సలహా ఎప్పటికీ తన మైండ్ లో ఉంటదని పంత్ తెలిపాడు. 2016 నుండి ఢిల్లీతో కొనసాగిన పంత్.. తొలిసారి లక్నో జట్టుతో చేరనున్నాడు. ఇప్పటివరకూ ఐపీఎల్ కెరీర్‌లో 111 మ్యాచులు ఆడిన పంత్.. 3,284 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**లక్నో సూపర్ జెయింట్స్ జట్టు**

**బ్యాటర్స్:** ఐడెన్ మార్క్రామ్, డేవిడ్ మిల్లర్, ఆయుష్ బడోని (రిటైన్), హిమ్మత్ సింగ్, మాథ్యూ బ్రీట్జ్కే.
వికెట్ కీపర్లు: రిషబ్ పంత్, నికోలస్ పూరన్ (రిటైన్), ఆర్యన్ జుయల్.

**ఆల్ రౌండర్లు:** అబ్దుల్ సమద్ (స్పిన్), మిచెల్ మార్ష్ (పేస్), షాబాజ్ అహ్మద్ (స్పిన్), యువరాజ్ చౌదరి (స్పిన్), రాజవర్ధన్ హంగర్గేకర్ (పేస్), అర్షిన్ కులకర్ణి (పేస్).

**స్పిన్నర్లు:** రవి బిష్ణోయ్ (రిటైన్), ఎం సిద్ధార్థ్, దిగ్వేష్ సింగ్.

**ఫాస్ట్ బౌలర్లు:** మయాంక్ యాదవ్ (రిటైన్), మొహ్సిన్ ఖాన్ (రిటైన్), ఆకాష్ దీప్, అవేష్ ఖాన్, ఆకాష్ సింగ్, షమర్ జోసెఫ్, ప్రిన్స్ యాదవ్.

# ఛాంపియన్స్ ట్రోఫీతో వాంఖడేలో అడుగుపెడతాం: రోహిత్ శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబైలోని ఐకానిక్ వాంఖడే స్టేడియంలో ఆదివారం (జనవరి 19) 50వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి లాంటి ముంబై దిగ్గజ క్రికెటర్లు హాజరయ్యారు. ఐకానిక్ గ్రౌండ్‌లో మాజీ క్రికెటర్లు తమ మధుర జ్ఞాపకాలను.. అనుభవాలను పంచుకున్నారు. ముంబై క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ గ్రాండ్ వేడుకలో రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీ గురించి మాట్లాడాడు. మిలియన్ల కొద్దీ అభిమానుల ఆశలను రేకెత్తిస్తూ ఛాంపియన్స్ ట్రోఫీతో వాంఖడేలో అడుగుపెడతామని ఈ సందర్భంగా చెప్పుకొచ్చాడు. రోహిత్ మాట్లాడుతూ.. "ఐసీసీ టోర్నమెంట్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎల్లప్పుడూ కల. దుబాయ్‌కి వెళ్లినప్పుడు మేము మరొక కలని ప్రారంభిస్తాము. 140 కోట్ల మంది ప్రజలు మా వెంటే ఉంటారని, అడుగడుగునా మాకు అండగా ఉంటారని నేను నమ్ముతున్నాను. ట్రోఫీని వాంఖడేకు తిరిగి తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేస్తాము". ఫిబ్రవరి 19 నుంచి జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్ గా వ్యవహరించబోతున్నాడు. 2013 లో ఇంగ్లాండ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని ధోనీ కెప్టెన్సీలో భారత్ గెలుచుకుంది. అప్పుడు ప్లేయర్ గా రోహిత్ శర్మ భారత్ టైటిల్ గెలవడంతో కీలక పాత్ర పోషించాడు. ఈసారి బ్యాటర్ గా.. కెప్టెన్ గా సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ నియంత్రణా మండలి రోహిత్ శర్మ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన బలమైన జట్టును ఎంపిక చేసింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులో చేరాడు. అలాగే, వన్డే ప్రపంచ కప్ అనంతరం జట్టుకు దూరమైన మరో భారత పేసర్ మహ్మద్ షమీ జట్టులో చోటు సంపాదించాడు.

# జైశ్వాల్‌కు ఛాన్స్ లేదు.. గిల్ ప్రతి మ్యాచ్‌లోనూ ఆడతాడు: హర్భజన్ సింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత వన్డే జట్టులో తొలిసారి యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ చోటు దక్కించుకున్నాడు. బ్యాకప్ ఓపెనర్ గా సెలక్ట్ అయిన జైశ్వాల్.. తుది జట్టులో స్థానం కష్టంగానే కనిపిస్తుంది. ప్రస్తుతం వన్డేల్లో భారత జట్టు ఓపెనర్లుగా కెప్టెన్ రోహిత్ శర్మ, యువ సంచలనం శుభమాన్ గిల్ ఆడుతున్నారు. రెండేళ్లుగా వీరు వన్డే జట్టులో నిలకడగా రాణిస్తున్నారు. రోహిత్ శర్మ కెప్టెన్ కావడం.. గిల్ ను వైస్ కెప్టెన్ గా ప్రకటించడంతో జైశ్వాల్ తుది జట్టులో ఆశలు వదులుకోవాల్సిందే అని భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నారు.

హర్భజన్ సింగ్ తన యూ ట్యూబ్ ఛానల్ లో మాట్లాడుతూ.. " ఛాంపియన్స్ ట్రోఫీకి శుభమాన్ గిల్ ను వైస్ కెప్టెన్ గా ప్రకటించారు. ఇప్పుడే జైశ్వాల్ ను ప్లేయింగ్ 11 లో చేర్చడం కష్టంతో కూడుకున్నది. రోహిత్ శర్మతో వైస్ కెప్టెన్‌గా గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. గిల్ ను మూడో స్థానానికి పంపించడం కుదరదు. ఎందుకంటే మూడో స్థానంలో కోహ్లీ బ్యాటింగ్ చేయాలి. ఒకవేళ గిల్ మూడో స్థానంలో.. ఆడితే కోహ్లీ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయాలి. అప్పుడు శ్రేయాస్ అయ్యర్ ను ఆడించడం కుదరదు. ఫామ్ లో ఉన్న జైశ్వాల్ ఆడితే బాగుంటుంది అని నేను భావిస్తున్నాను". అని హర్భజన్ సింగ్ అన్నారు. మూడేళ్ళుగా గిల్ వన్డేల్లో నిలకడగా రాణిస్తున్నాడు. 58 యావరేజ్ తో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 47 వన్డేల్లో 2328 పరుగులు చేసిన గిల్ ఖాతాలో 6 సెంచరీలు.. 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. న్యూజిలాండ్ పై వన్డేల్లో డబుల్ సెంచరీ బాదాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్ లో విఫలమైనా.. వన్డేల్లో అద్భుతంగా రాణిస్తున్నాడు. మరోవైపు జైశ్వాల్ టెస్టుల్లో సూపర్ ఫామ్ తో తొలిసారి వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నాడు

**ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు:**
రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్సర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్.

# సర్పకన్య నాగిని నృత్యానికి 2 కోట్ల వ్యూస్

**హైదరాబాద్ పెన్ పవర్:** అవును.. ఆకాశం నుంచి దిగి వచ్చిన దేవతా సుందరి ఈ మనోహరి. చూడగానే తళుక్కున వెండిమబ్బులా మెరుస్తోంది. నీలి నింగి అంచుల్ని తాకిన ముగ్ధ మనోహరిని తలపిస్తోంది. ఇంతలోనే సర్పకన్యలా నాగిని నృత్యంతో కట్టి పడేస్తోంది. ఇంతకీ ఎవరీ సుందరి? అంటే.. కచ్చితంగా బాహుబలి మనోహరి నోరాఫతేహి అని చెప్పేయొచ్చు.నోరా ఇటీవల వరుసగా సింగిల్ ఆల్బమ్స్ తో కుర్రకారును కట్టిపడేస్తోంది. ఓవైపు డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా కనిపిస్తూనే దక్షిణాదినా తనవైపు వచ్చే పెద్ద తెర అవకాశాల్ని అందిపుచ్చుకుంటోంది. ఇటీవల జాసన్ డెరులోతో కలిసి తన కొత్త పాట వీడియో %-%స్నేక్%-%ను విడుదల చేసింది. నోరా మంత్రముగ్ధులను చేసే ప్రదర్శన 2 కోట్ల (20 మిలియన్ల) వీక్షణలతో సంచలనం సృష్టించింది.
తాజాగా ఈ వీడియో ఆల్బమ్ కోసం ప్రత్యేక ఫోటోషూట్ నుంచి ఎంపిక చేసిన ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. నోరా వెండి మబ్బులను తలపించే అందమైన డిజైనర్ దుస్తుల్లో మైమరిపించింది. ఈ దుస్తులను ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించారు. లాంగ్ స్కర్ట్, లేత గులాబీ రంగు బ్రాలెట్‌తో నోరా సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. నోరా ఈ పాటలో ఎప్పటిలానే బోల్డ్ మూవ్స్ తో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ వీడియో, ఫోటోలు ట్రెండింగ్ గా మారుతున్నాయి.కెరీర్ మ్యాటర్‌కి వస్తే .. నోరా నటించిన తాజా కన్నడ చిత్రం %-%కేడీ: ది డెవిల్%-% రిలీజ్ కోసం అభిమానులు వేచి చూస్తున్నారు. వరుణ్ తేజ్ %-%మట్కా%-%లో సోఫియా అనే పాత్రను నోరా పోషించిన సంగతి తెలిసిందే. నోరా తన అద్భుతమైన నటనను కనబరిచినా మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించినంతగా ఆడలేదు.



దిశా పటానీ యొక్క తాజా లుక్: చీరలో స్టైలింగ్‌లో మాస్టర్ క్లాస్



శ్రీముఖి యొక్క పూల్‌సైడ్ పోజ్: గ్లామర్ యొక్క స్నాప్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com